జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 96 | హైదరాబాద్, జనవరి 24 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# దేశానికి బెంగాల్ అమూల్య సంపదనిచ్చింది

## స్వాతంత్ర్య సంగ్రామానికి నేతాజీ కొత్త దిశనిచ్చారు : ప్రధాని మోదీ

**కోల్‌కతా, జనవరి 23 (ప్రజా పాలన) :** బెంగాల్ భూమి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సహా ఎంతో మంది మహెూన్నత వ్యక్తులను దేశానికి అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా శనివారం కోల్‌కతాలోని విక్టోరియా మెమోరియల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, గవర్నర్ జగదీప్ ధన్‌కర్ కూడా హాజరయ్యారు. నేతాజీ 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన స్మారకంగా స్టాంపు, నాణెం ను విడుదల చేస్తూ.. ప్రతిఏటా ఆయన జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గానే జరుపుకొంటామని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని 'ఆత్మనిర్భర్ భారత్'గా తీర్చిదిద్దే క్రమంలో 130కోట్ల



మంది భారతీయులను ఏ శక్తీ ఆపలేదని మోదీ స్పష్టం చేశారు. 'దేశానికి స్వాతంత్ర్యం కల్పించేందుకు నేతాజీ చేసిన త్యాగాలు మరువలేనిది. కాబట్టి ప్రతి భారతీయుడు ఆయనకు రుణపడి ఉంటాడు. ప్రపంచ దేశాల ముందు నేడు భారత్‌ను ఆయన గర్వించే విధంగా చేశారు. నేతాజీ దృఢమైన భారత్ గురించి కలలు కన్నారు. ఆయన కలలు కన్న మార్గంలో నేడు ఎల్ఏసీ నుంచి ఎల్ఓసీ వరకు పటిష్ఠంగా తయారైంది. ఈ రోజు నిర్మితమైన ఈ కొత్త భారతదేశాన్ని చూస్తే నేతాజీ భావన ఎలా ఉండేదో. ప్రపంచం మహిళల ప్రాథమిక హక్కుల గురించి చర్చిస్తున్న సమయంలోనే.. నేతాజీ భారత్‌లో ఝాన్సీ రాణి వంటి వీరనారీమణులతో స్వాతంత్ర్య సంగ్రామం కోసం రెజిమెంట్‌ను తయారు చేశారు. వారికి శిక్షణ ఇచ్చి దేశం కోసం పాటు పడేలా తయారు చేశారు' అని మోదీ ఆయన సేవల్ని కొనియాడారు. బెంగాల్ గురించి మాట్లాడుతూ.. ఈ భూమి దేశానికి అన్ని రంగాల్లో వెలకట్టలేని సంపదను ఇచ్చిందన్నారు.

'నేతాజీ వంటి మహెూన్నత వ్యక్తిని కన్న ఈ నేలకు నేను వందనాలు చేస్తున్నా. ఆయన దేశంలోని ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమే. ఆయన త్యాగాల్ని, సేవల్ని గుర్తుపెట్టుకోవడం మన విధి. మన దేశానికి జాతీయ గీతాన్ని అందించింది కూడా ఈ భూమే' అని మోదీ పేర్కొన్నారు. దేశంతో పాటు బెంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## పిలిచి అవమానించారు.. మాట్లాడను : మమత




**కోల్‌కతా, జనవరి 23 (ప్రజా పాలన) :** విక్టోరియా మెమోరియల్ వేదికగా జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒకింత అసహనానికి లోనయ్యారు. తనకు అవమానం జరిగిందంటూ మాట్లాడేందుకు నిరాకరించారు. నేతాజీ 125 జయంతిని పురస్కరించుకుని స్థానిక విక్టోరియా మెమోరియల్ వేదికగా శనివారం ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ, గవర్నర్ జగ్‌దీప్ ధన్‌కర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడేందుకు మమతను ఆహ్వానించారు. అయితే, ఆమె వేదికపై చేరుకునే సమయంలో కొందరు పెద్దఎత్తున మోదీకి మద్దతుగా నినాదాలు చేశారు.

మిగతా 7లో..

## చైనా దళాలను ఉపసంహరిస్తేనే...భారత్ వెనక్కి

### రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ జనవరి 23 (ప్రజాపాలన) : సరిహద్దుల నుంచి చైనా తమ దళాలను ఉపసంహరించనంత వరకు తాము కూడా దళాలను వెనక్కి పంపించమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. లడాఖ్ సరిహద్దులో చైనాతో ప్రతిష్టంభన నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే నమ్మకం ఉన్నట్లు ఆయన తెలిపారు. సరిహద్దుల్లో



భారత్ తన మౌళికసదుపాయాలను అత్యంత వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. అయితే చైనా కొన్ని ప్రాజెక్టులను అడ్డుకుంటోందన్నారు. దళాల సంఖ్యను తగ్గించబోమని, చైనా ఆ ప్రక్రియ మొదలుపెట్టనంత వరకు తాము కూడా దళాలను తగ్గించమని మంత్రి వెల్లడించారు. చైనాతో జరుగుతున్న చర్చలకు డెడ్‌లైన్ లేదన్నారు. ఆసమస్యకు తేదీని ఖరారు చేయలేమన్నారు. చర్చలతో సమస్య పరిష్కృతమవుతుందన్న నమ్మకం ఉందన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా ఓ గ్రామాన్ని నిర్మిస్తున్నట్లు వస్తున్న వార్తలపైన కూడా మంత్రి స్పందించారు. ఆ నిర్మాణం చాలా ఏళ్ల నుంచి సాగుతున్నట్లు చెప్పారు.

## డ్రాగన్ దూకుడుకు చెక్

న్యూఢిల్లీ :జనవరి 23, ప్రజాపాలన : నియంత్రణ రేఖ వెంబడి చైనా దళాలు దూకుడు ప్రదర్శిస్తే భారత్ సైతం దుందుడుకుగా వ్యవహరిస్తుందని భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్‌మార్షల్ ఆర్‌కేఎస్ బధౌరియా స్పష్టం చేశారు. ఎల్ఏసీ వద్ద డ్రాగన్ దూకుడును ప్రస్తావించగా భారత్ కూడా దీటుగా ప్రతిస్పందిస్తుందని బదులిచ్చారు. భారత్-చైనాల మధ్య పెనువివాదం అంతర్జాతీయంగా చైనాకు మంచిదికాదని హితవు పలికారు. చైనా అంతర్జాతీయ ప్రణాళికలకు భారత్‌తో వ్యవహరిస్తున్న దుందుడుకు వైఖరికి పొంతన లేదని దుయ్యబట్టారు. ఎల్ఏసీ వెంబడి చైనా భారీగా దళాలను మోహరించడంతో పాటు పెద్దసంఖ్యలో రాడార్లు, ఉపరితలం నుంచి గగనతల క్షిపణులు, ఉపరితలం నుంచి ఉపరితల క్షిపణులను మోహరించిందని చెప్పారు. చైనా సన్నద్ధతకు దీటుగా భారత్ సైతం అన్ని చర్యలూ చేపట్టిందని స్పష్టం చేశారు. తూర్పు లడఖ్‌లో ఉద్రిక్తతల కారణంగా గత ఆరునెలలుగా భారత్-చైనాల మధ్య సరిహద్దుల్లో ప్రతిష్టంభన నెలకొంది. ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరు దేశాల సైనిక, దౌత్యాధికారుల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా అంగీకారం కుదరలేదు.

## పాలమూరు-రంగారెడ్డి ని ఈ ఏడాదిలోగా పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్,జనవరి 23, ప్రజాపాలన : వలసల జిల్లాగా పేరొందిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు, దుర్భిక్షానికి నెలవైన రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఈ ఏడాది చివరి నాటికి వందశాతం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఆదేశించారు. ఫ్లోరైడ్, వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నల్గొండ జిల్లాలోని మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించే డిండి ప్రాజెక్ట పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్టులకు ఈ ఏడాది బడ్జెట్లోనూ నిధులు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. అత్యవసర, తక్కువ వ్యయ పనులను వివిధ స్థాయిల అధికారులే మంజూరు చేసి నిర్వహించే అధికారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సీఎం వెల్లడించారు. మస్కూరీలను నీటి పారుదలశాఖలో విలీనం చేసి లష్కర్లుగా వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, వారికి శిక్షణ ఇచ్చి ప్రాజెక్టుల నిర్వహణలో ఉపయోగించుకోనున్నట్లు సీఎం



తెలిపారు.పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల పనుల పురోగతిపై సీఎం కేసీఆర్ శనివారం ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, సురేందర్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్, సీఎం కార్యదర్శి స్మితా సభర్వాల్, నీటి పారుదల శాఖ సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్‌సీ మురళీధర్ రావు,

మిగతా 3లో..

## బైడెన్ దూకుడు.. 3 రోజుల్లో 30 ఆదేశాలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫుల్ జోష్‌లో ఉన్నారు. అధికారం చేపట్టిన మూడు రోజుల్లోనే ఆయన 30 ఆదేశాలపై సంతకాలు చేశారు. ట్రంప్ విధానాలను శరవేగంగా ఆయన రద్దు చేస్తున్నారు. కరోనా వైరస్ సంక్షోభం నుంచి బయటపడడమే కాకుండా.. ట్రంప్ విధానాలను రద్దు చేసేందుకు బైడెన్ ఉత్సుకత చూపిస్తున్నారు. 30 ఎగ్జిక్యూటివ్ ఆదేశాల్లో.. బోర్డర్ గోడ నిర్మాణం కోసం నిధులను నిలిపివేయాలని ఆదేశించారు. ముస్లిం దేశాలపై ఉన్న ట్రావెల్ బ్యాన్ ఎత్తివేయడం.. మాస్క్ తప్పనిసరి లాంటి ఆదేశాలు ఉన్నాయి. ట్రంప్ రూపొందించిన సుమారు పది విధానాలను రివర్స్ చేస్తూ బైడెన్ ఆదేశాలు ఇచ్చారు.




## పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం:కేటీఆర్

హైదరాబాద్,జనవరి 23, ప్రజాపాలన : పెట్టుబడులకు అనువైన రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ భవన్‌లో వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఇండస్ట్రీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్, ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఈజ్ ఆఫ్ డూయింగ్, బెస్ట్ లివింగ్ సిటీ విభాగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందన్నారు. పెట్టుబడులకు తెలంగాణ అనుకూలమన్నారు. టీఎస్ ఐ-పాస్ ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజుల్లో అనుమతి ఇవ్వకుంటే ఇచ్చినట్టే పరిగణించేలా చట్టం చేశామన్నారు. పరిశ్రమలకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ పరిశ్రమలు పెట్టేవాళ్లు స్థానిక యువతకు అవకాశం కల్పించాలన్నారు. స్థానికులకు అవకాశం కల్పించే పరిశ్రమలకు ఇన్సెంటీవ్‌లు ఇస్తామన్నారు.కేంద్రం దక్షిణాది రాష్ట్రాలను కూడా




పట్టించుకోవాలన్న మంత్రి కేటీఆర్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫార్మా సిటీకి కేంద్రం సహకారం అందించడం లేదని తెలిపారు. ప్రపంచానికే వ్యాక్సిన్ క్యాపిటల్‌గా ఉన్న హైదరాబాద్‌కి కేంద్రం చేసిందేమి లేదన్నారు. రాబోయే బడ్జెట్‌లోనైనా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం పైసా ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నపూర్ణగా మారిందని పేర్కొన్నారు.

## సుభాష్ చంద్రబోస్.. జయంతే కాని వర్ధంతి లేని మహావీరుడు

### మల్లాపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు




మల్లాపూర్, జనవరి 23 (ప్రజాపాలన ) : 'నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అంటూ స్వాతంత్రం కొసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం... మరణం లేని అమరుడు సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మల్లాపూర్ మండలం పాత దాం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మల్లాపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు అధ్వర్యంలో గ్రామంలో ప్రధాన కూడలి వద్ద ఉన్న చంద్రబోస్ విగ్రహం దగ్గర జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మండ్లు మాట్లాడుతూ భారత్‌కు ఆయుధాలతో పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతుడు.. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అదే ఆచరణలో పెట్టిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అందెలకు సన్మానం



బాలాపూర్ :ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామనివాసి అయినటువంటి మహేశ్వరం నియోజకవర్గం బి జె పి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మళ్లీ అవకాశం ఇవ్వడం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. బడంగ్ పేట్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ.... అందెల నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. సుజాత గౌడ్. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు గర్వకారణం అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనితా నాయక్ సహ భాస్కర్ గౌడ్, జనార్దన్, రవీందర్ గౌడ్, నాగభూషణం, అనిల్, చక్రవర్తి నాయుడు, మాణిక్ ప్రభు, డాక్టర్ అశోక్, మహేశ్వరి, సునీత, పాపనయ్య, ఆదినారాయణ తోపాటు మీర్పేట్ జనప్రియ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గా సుతారి రాజేందర్



మల్లాపూర్, జనవరి 23 (ప్రజాపాలన):కోరుట్ల నియోజకవర్గ మున్నూరు కాపు కో-ఆర్డినేటర్ గా సుతారి రాజేందర్ పటేల్ ని నియమిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు భాదినేని రాజేందర్ పటేల్, ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియమకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## సిలివేరి సాంబశివ కు పవిత్ర భీమానది పుష్కర పురస్కారం



బాలాపూర్ : ప్రజాపాలన : మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిలివెరి సాంబశివకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 12 పుష్కర నదుల జాతీయ పురస్కారాలు భాగంగా కరోనా సమయం లో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి శనివారం నాడు జీవనది ఫౌండేషన్ పవిత్ర భీమా నది పురస్కారం అవార్డు జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీ దుర్గ చేతుల మీదుగా సిలివెరి సాంబశివ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగాచార్యులు, నెల్లుట్ల ప్రవీణ్ చందర్, శ్రీ జిగేల్ జీవన్ జబర్దస్ టీం లీడర్, సురేందర్, సంజయ్ సింగ్, మరియు జీవనది ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, జనవరి 23 (ప్రజాపాలన):జగిత్యాల పట్టణంలోని 33వ వార్డ్ అన్నపూర్ణ చౌరస్తా లో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గంగపుత్రుల సంఘం కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ గట్టు సతీష్ స్థానిక కౌన్సిలర్ బండారి రజిని నరేందర్ తెరాస కౌన్సిలర్స్ పిట్ట ధర్మరాజు కోరే గంగమల్లు సిరికొండ పద్మాసింగరావు నాయకులు బండారి విజయ్ అల్లాలఆనంద్‌రావునాయకులు పాల్గొన్నారు.



## ఫోన్ పే, గూగుల్ పే లలో.. రెండు వంద రూపాయలకే అక్రమ రవాణా అవుతున్న ఇసుక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనిచర్ల మండలం లోని కేశవపురం పంచాయతీ పరిధిలోని గుంపెన గూడెం గ్రామంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతోంది ఇటువైపుగా ఏ ఒక్క అధికారి చూసే దాఖలాలే కరువయ్యాయి.కొన్ని నెలల క్రితం ఈ యొక్క ఇసుక క్వారీ ఎమ్మెల్యే గారి చేతుల మీదగా బ్రహ్మాండంగా ప్రారంభోత్సవం జరిగింది. ఆన్లైన్ ఇసుక మీసేవ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని. ఒక ట్రిప్ కు 1600 రూపాయలను మీసేవ ద్వారా ఆన్లైన్ లో బుక్ చేసుకోవడం జరుగుతుంది.. దానితో కొందరు వ్యక్తులు తమ స్వార్థపూరిత ఆలోచన తో, అడ్డదారిలో విచ్చలవిడిగా, అక్రమ రవాణా లకు పాల్పడుతున్నారు. దీనితో మండలంలోని రెవెన్యూ అధికారులు కానీమైనింగ్ డిపార్ట్మెంట్ పట్టించుకోని వైనం ఇసుక తోలడానికి కనీసం సమయం ఉదయం 7 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 3 గంటల 30 నిమిషాలకు. ఇసుక క్వారీ లోకి రావాలి. రావాలి. కానీ ఉదయం 5:30 నుంచి సాయంత్రం 6,7గంటల వరకు ఈ యొక్క ఇసుక తోలడం. జరుగుతుంది. అయితే ఈ ఒక్క ఇసుక తోలడం లో ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవడం వల్ల నేరుగా సెల్ ఫోన్ లోకి ఓటిపి రావడం జరుగుతుంది. అది వచ్చినప్పుడే ఇసుకను తోలడం. జరుగుతుంది. కానీ ఇక్కడ. ఉన్న అధికారిఎస్ ఆర్ ఓ. రాకముందే ట్రాక్టర్ నీ ఫోటో చేయకముందే వారు ఇసుకను అక్రమంగా తీసుకొని పోవడం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా కొంతమంది చెప్పొచ్చేదేమిటంటే... ఇక్కడున్న అధికారులకు ఫోన్ పే లో గూగుల్ పే లో ఒక 200 కొడితే వారు కామ్ గా ఉంటారు అనే ఆలోచనతో...ఉన్నారు అని కొంతమంది వ్యక్తులు ఈ విధంగా చెప్పుకుంటూ వచ్చారు... అయితే మైనింగ్ సంబంధించిన సదరు అధికారులు గాని,,, రెవిన్యూ పరమైనఅధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ యొక్క ఇసుక అడ్డదారిన



పడుతుందని ఇక్కడ ప్రజలు తెలియజేయడం జరుగుతుంది. అయితే రెవెన్యూ అధికారులు చూసినా గాని పట్టించుకోవడం లేదని వాపోతున్నారు మైనింగ్ సంబంధించిన అధికారి ఎస్ ఆర్ వో ఇక్కడ డ్యూటీ చేసినా వారు వైఫల్యం చెందుతున్నారని. కొంత మంది అధికారులుఅవినీతికి పాల్పడుతున్నారని.... అలాగే సంఘాల వ్యక్తులు ఇష్టం వచ్చినట్టు దోచుకుంటున్నారని. వారి వల్లఈ యొక్క ఇసుక క్వారీ నిర్విరామంగా అక్రమాల పాలు జరుగుతుంది. ఇలాగే చోద్యం చూస్తూ ఉంటే అధికారులు దీనిపైన ఎవరు కావాల్సినంత వారు దోచుకు పోతుంటే. ప్రభుత్వ ఖజానా కు చాలా వరకు గండి పడుతుందని చాలామంది ప్రజలు వాపోతున్నారు.

## గొర్రెల మంజూరులో లబ్దిదారులకు తీవ్ర నష్టం

### అధికార మంత్రులు పోలీసుల ప్రహరీల మధ్య పర్యటనా... తలసాని వ్యాఖ్యలు లా అండ్ ఆర్డర్ కె విఘాతం:ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



బీరుపూర్, జనవరి 23 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రంలో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పర్యటించి గొల్ల కురుమలకు మంజూరైన గొర్రెలను పరిశీలించారు. డి.డి కట్టిన రెండు సంవత్సరాలకు మంజూరు కావడంతో తీవ్ర స్థాయిలో నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. ఒక యూనిట్ కు 31 వేలు డి.డి కడితే 5 వేల ఖర్చుతో 36 వేలు ఖర్చు అయ్యాయని అన్నారు. తాడుక లక్ష్మీకి 13 తుల శైలజ 13 సంపత్ మహేష్ 10 తాడుక హరీశ్ 10 చొప్పున గొర్రెలు మంజూరు కావడంతో మిగత గొర్రెలు ఎప్పుడు మంజూరు అవుతాయో? గొర్రెల ఉత్పత్తి... మగ పొట్టేల్ లేకుండ సంతానోత్పత్తి ఎలా వృద్ధి చెందుతుందోనని పొట్టేల్ లేకుండ గొర్రెలు ఎందుకు ఇచ్చారోనని లబ్దిదారులు తలలు పట్టుకుని ఆవేదన వ్యక్తం చేస్తుండగా... వెనువెంటనే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అధికార మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గంగపుత్రులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి పోలీసుల ప్రహరీల మధ్య పర్యటన చేస్తు స్థానికులను పోలీసు స్టేషన్లో వేసి 144 సెక్షన్ విధించి గొర్రెల పంపిణీ చేయడం ఏంటని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మంత్రులు ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నారా? రాచరికపు పాలనలో ఉన్నారో? చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి తలసానికి జిల్లా అధికార యంత్రాంగంతో రివ్యూ నిర్వహించకుండ శాఖ పరమైన అంశాలపై లోతుగా చర్చించకుండ గంగపుత్రులు మత్స్యరాజుల మధ్య రెచ్చిగొట్టే వ్యాఖ్యలు చేసి పోలీస్ యంత్రాంగానికి విఘాతం కల్గించి లా అండ్ ఆర్డర్ ను అదుపు తప్పే విదంగా ప్రకంపనాలు సృష్టించిన తలసానిని మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటీసీ పాత పద్మారమేష్ వైస్ ఎంపీపీ బలుమూరి లక్ష్మణ్ రావు ఎంపీటీసీలు రంగు లక్ష్మణ్ ఆడెపు మల్లీశ్వరి ప్యాక్స్ చైర్మన్ పొల్సాని నవీన్ రావు గుడిసె జితేందర్ యాదవ్ కొండ్ర రాంచందర్ రెడ్డి చెరుపూరి శుభాష్ బదినపల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల సర్వ సభ్య సమావేశం






మల్లాపూర్, జనవరి 23 (ప్రజాపాలన ) : మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మల్లాపూర్ మండల అధ్యక్షులు కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి అధ్యక్షతన శనివారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మండల స్థానిక అధికారులు మరియు మండల స్థానిక ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు హాజరయ్యారు. సమావేశంలో అన్ని శాఖల పై సమస్యలు చర్చించగా, పలు గ్రామ సర్పంచులు విద్యుత్ పై సమస్యలు ఉన్నాయని వాటిని వేగంగా పరిష్కరించాలని విద్యుత్ ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, వైస్ ఎంపిపి గౌరు నాగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్ల నర్సయ్య, మరియు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు. సమావేశాన్ని బైకాట్ చేసిన కాంగ్రెస్, బిజెపి ఎంపిటిసి సభ్యులు మల్లాపూర్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వ సభ్య సమావేశంలో కాంగ్రెస్, బిజెపి ఎంపిటిసి సభ్యులు మేము ప్రతి సర్వ సభ్య సమావేశానికి హాజరవుతూ సమస్యలు వినవిచుకున్న సమస్యలు పరిష్కారం కావడం లేదని ఉత్సవ విగ్రహం లాగా ఉన్నామని సమావేశం నుండి బైకాట్ అవుతున్నామని రేగుంట ఎంపిటిసి శ్రీనివాస్ అని సమావేశం నుండి వెళ్ళిపోయారు.

## కాంట్రాక్టర్ల కమీషన్లు-గోవా విహార యాత్రలు

### 4రోజుల నుండి కానరాని కమీషనర్, పాలకవర్గం





రాయికల్, జనవరి 23(ప్రజాపాలన): రాయికల్ పట్టణ పురపాలక సంఘం కౌన్సిలర్ లు, చైర్మన్,కమీషనర్ తో సహ గోవా యాత్రకు వెళ్లారు.గత 4 రోజులుగా గోవాలో షికారు చేస్తూ విందులు వినోదాలు జల్సాల తో విహరిస్తున్నారు.పట్టణం లో 25 కోట్ల నిధులు అభివృద్ది పనులు జరుగుతుండగా వాటి పనుల కాంట్రాక్టర్ లు భారీగా కమీషన్ లు ఇవ్వడం తో అక్రమాలకు అలవాటు పడ్డ రాయికల్ పురపాలక సంఘం సభ్యులు అక్రమ సంపాదనతో షికారులు చేసేందుకు గోవా వెళ్లి, విచ్చల విడిగా తిరుగుతున్నారు. పవిత్రమైన రాజకీయ విభాగాల్లో ఉన్నవారు అక్రమ సంపాదన కోసం ఎంజాయ్ చేస్తూ ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి ఎద్దేవా చేస్తున్నారు. ప్రత్యక్ష, పరోక్ష పార్టీ అని చూడకుండా అందరూ, కౌన్సిలర్ లు ఒకటై విచ్చల విడిగా విహరిస్తున్నట్లువంటి తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. గత నాలుగురోజులుగా ప్రజలు నిత్యావసరాలను ఎవరు తీర్చాలి?? ప్రభుత్వ నిర్దేశానుసారము కమీషనర్ పనులు ఎవరు నిర్వర్తించాలి?? ఇది బాధ్యతారాహిత్యం కాదా..? ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలతో ఎన్నుకోబడిన నాయకులు ప్రభుత్వ అధికారితో కలిసి గోవా వెళ్లి ఎంజాయ్ చేయటం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే అని''మరి ప్రజలకు ఏవిం సమాధానం చెప్తారు.ఈ విషయాన్ని గమనించి కలెక్టర్ రాయికల్ మునిసిపల్ మీద ఎంక్వయిరీ చేయించి అవినీతిని వెలికి తీసి, ప్రజాధనాన్ని రక్షించి, ప్రభుత్వ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజల తరపున కోరుతున్నాము.

## ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



జగిత్యాల, జనవరి 23 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దయ్యాల మల్లారెడ్డి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి వనమాల నిరంజన్ యువత అధ్యక్షులు కోరుకంటి రాము జిల్లా కార్యదర్శి ఏలేటి సురేందర్ రెడ్డి అజ్జర్ ఖాన్ పట్టణ నాయకులు పొట్టపత్తిని చక్రపాణి ఆముద శ్రీనివాస్ అరే శంకర్ దబ్బుగొట్టు గోవర్ధన్ బుర్ర గిరిధర్ గంధం సుధాకర్ గుగ్గిళ్ళ సత్యనారాయణ జాకిర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధస్థూపం అభివృద్ధి కి టూరిజం నుండి కోటి ముప్పై ఆరు లక్షల నిధులు మంజూరు



పాలేరు నేలకొండపల్లి జనవరి 23 ప్రజా పాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జిగూడెం గ్రామాల మధ్య బౌద్ధ స్థూపం అభివృద్ధి కి టూరిజం %ద% స్పాట్ గా తీర్చిదిద్దుటకు ఇక్కడ ప్రజల కోరిక మేరకు పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గారిలి కృషి మేరకు బౌద్ధస్థూపమునకు 1.36 లక్షల మంజూరు చేయటం జరిగింది.త్వరలో పనులు చేపటనున్నారు దేని అభివృద్ధికి కృషి చేసి,మంజూరు చేయించిన పాలేరు నియోజకవర్గ శాశనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గారికి,టూరిజంశాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారికి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి నేలకొండపల్లి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నేలకొండపల్లి మండల టిఆర్ఎస్. పార్టీ. అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య

## కుల వృత్తుల్లో కార్పొరేట్ శక్తులు రావడం ప్రమాదకరం

### ట్రస్మా మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రజాపాలన : కుల వృత్తుల్లో కార్పొరేట్ శక్తులు రావడం ప్రమాదకరమని ట్రస్మా మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా అన్నారు. శనివారం కార్పోరేట్ సంస్థలకి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నాయి బ్రాహ్మణ (మంగలి ) సంఘం నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. వారికి సంఘీభావంగా ట్రస్మా మంచిర్యాల పట్టణం తరపున మంచిర్యాల ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు . చాపకింద నీరులా కార్పొరేట్ శక్తులు అన్ని రంగాలలో అడుగుపెట్టి చిన్న , మధ్యతరగతి సంస్థల్ని మట్టుబెడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.దీన్ని ఖచ్చితంగా అందరూ ఖండించాలని కోరారు. అదేవిధంగా ట్రస్మా మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకి ఏ వ్యవస్థమీద కూడా సరైన అవగాహన లేదని విమర్శించారు. నాయిబ్రాహ్మణులందరూ ఒకేతాటిపై నిలబడి కార్పొరేట్ సంస్థలని తరిమికొట్టాలని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటం ఆపొద్దని అలాగే ఈ పోరాటాన్ని మంచిర్యాలకే పరిమితం చెయ్యకుండా అన్ని జిల్లా కేంద్రాలలో దీక్షా శిబిరాలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మార్చాలని తెలిపారు. అదేవిధంగా అన్ని కుల సంఘాల మద్దతు కూడగట్టు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మంచిర్యాల పట్టణ కోశాధికారి శిరీష , వర్కింగ్ ప్రెసిడెంట్ విక్రమ్ రావు ,పట్టణ ఉపాధ్యక్షులు జహీరా కాతూన్, కరెస్పాండెంట్స్ సునీత, శేఖర్ మరియు జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# నిరుద్యోగుల కల్ప తరువు ఏకెఆర్ స్టడీ సర్కిల్

**తక్కువ ఫీజుతో నాణ్యమైన శిక్షణ**
**కార్పోరేట్ కోచింగ్ సెంటర్లకు మించి రాష్ట్ర ర్యాంకులు**
**ఏకెఆర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు బి వి రమణ**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : జీవిత గమ్యానికి లక్ష్యం నిర్దేశంగా ఉండాలి. అది తల్లదండ్రుల ఆకాంక్షను నెరవేర్చేలా ఉంటే ఇంకా మంచిది. తమ సంతానం ఆర్థికంగా ఎదిగేలా ఉండాలని కోరుకోని కుటుంబం ఉండదు. తల్లిదండ్రులు తాము పడ్డ కష్టాలు తమ పిల్లలకు రావద్దని వేయి దేవుళ్ళకైనా మొక్కుతారు. తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చుటకు నాణ్యమైన విద్యను అందించే విద్యాలయాలు అందుబాటులో ఉండాలి. జీవితంలో ఆర్థికంగా ఎదగాలనే దృఢ సంకల్పం ఉండాలి. అలాంటి మార్గాన్నే ఎంచుకొని సఫలీకృతుడైన వ్యక్తి గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. నేర్చుకొని సాధించాలనే కసి, పట్టుదల ఉన్న ఏ వ్యక్తి అయినా రాణిస్తాడనే ఉదాహరణకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచాడు ఏకెఆర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకుడు శిక్షకుడు బాశెట్టి వెంకట రమణ ( బి వి రమణ ).

పరిచయం :
వికారాబాద్ జిల్లా కులక్ చర్ల మండలం కుసుమసముద్రం గ్రామానికి చెందిన బాశెట్టి వెంకటమ్మ గౌరయ్య పుణ్యదంపతులకు ముగ్గురు సంతానం. ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్ళు. తల్లిదండ్రుల చదువులు ప్రాథమిక స్థాయైనా తమ సంతానాన్ని బాగా చదివించారు. బి వి రమణ ఎస్ఎస్ఎస్సీ వరకు పుట్టపహాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్, డిగ్రీ శ్రీ అనంత పద్మనాభ కళాశాలలో, ఎంఎస్సీ ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. ఎంఎస్సీలో గణిత ప్రాధాన్యత సబ్జెక్టును ఎంచుకొని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించారు. వ్యాపార కుటుంబ నేపథ్యం కారణంగా గణిత సబ్జెక్టును ఆసక్తితో నేర్చుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం : 2003లో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ రెండవ సంవత్సరం చదువుతుండగా ఎస్జిటీ నోటిఫికేషన్ పడ్డది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎలాంటి కోచింగ్ లేకుండా డిఎస్సీ పరీక్ష రాయగా 0.5 మార్కులతో ఉద్యోగం అందని ద్రాక్షలా మిగిలింది.

ఏకెఆర్ స్టడీ సర్కిల్ స్థాపనకు పునాది :
ఎక్కడైతే కోల్పోతామో తిరిగి అక్కడే సాధించాలనే కసి పట్టుదల పెరిగింది. తనకు నాణ్యమైన కోచింగ్ సెంటర్ ఉంటే నేను తప్పక ప్రభుత్వ ఉద్యోగం సాధించేవాడిని. నేను కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇతరులు కోల్పోరాదనే ఉద్దేశ్యంతో వికారాబాద్ పట్టణంలో ఏకెఆర్ స్టడీ సెంటర్ ఏర్పాటుకు బీజం పడింది. సబ్జెక్టు బోధనలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరుద్యోగార్థులకు ఆశల, ఆశయాల పల్లకిగా మార్చాడు. ఐఎస్ఈటి ( ఐసెట్ ), ఎంఎస్సీ గణితం సబ్జెక్టులతో కోచింగ్ ను ప్రారంభించారు. తానే స్వయంగా గణితాన్ని బోధించేవాడు. గణిత సబ్జెక్టును ఇష్ట పడని వారిని సైతం టిప్స్ తో నిరుద్యోగార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని రేకెత్తించారు. 2003 నుండి 2010 వరకు నిరంతర శిక్షణ, వారాంతంలో మాక్ టెస్టులు కండక్ట్ చేయడం, అభ్యాసన ప్రక్రియలు చేయించడం వంటి నిత్యకృత్యాలు జరుగుతాయి. ఎప్పటికప్పుడు నిరుద్యోగార్థి సబ్జెక్టులపై పట్టు సాధించే వరకు భగీరథ ప్రయత్నం కొనసాగుతుంది.

2010 నుండి టెట్ ( టిఈటి ), కాన్ స్టేబుల్, విఆర్ఒ, గ్రూపు 2, పంచాయతీ సెక్రెటరీ, డిఎస్సీ వంటి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రభంజనం సృష్టించింది ఏకెఆర్ స్టడీ సెంటర్.

రాష్ట్ర ర్యాంకులు, గుర్తింపు రావడం :
గత ప్రభుత్వ నోటిఫికేషన్ లో ఎస్జిటిలో 150 మంది, పంచాయతీ సెక్రటరీలో 250 మంది, కాన్ స్టేబుల్ 300 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం మా సంస్థకు గర్వకారణంగా ఉంది.



## ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

జగిత్యాల, జనవరి 23 (ప్రజాపాలన): జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోదివ్యంగుల సంక్షేమ శాఖ ద్వారా 1లక్ష 20 వేల నిధులతో మంజూరైన 3 ట్రై సైకిల్స్ ని అర్హులైన లబ్దిదారులకు బ్యాటరీ అపరేటెడ్ ట్రై సైకిల్స్ ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జడ్పీ ఛైర్ పర్సన్ దావా వసంత మున్సిపల్ ఛైర్పర్సన్ భోగ శ్రావణి పంపిణీ చేశారు.

## జీవితమంతా దేశ సేవలోనే గడిపిన మహనీయుడు నేతాజీ

**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**అడిషనల్ ఎస్పీ వై. వి. ఎస్ సుధీంద్ర**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి/రెబ్బేన, జనవరి23, ప్రజాపాలన :జీవితమంతా దేశ సేవలోనే గడిపిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ వై. వి. ఎస్ సుధీంద్ర అన్నారు. రెబ్బెన మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నక్కలగూడలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125 జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ వై. వి. ఎస్ సుధీంద్ర పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన స్పూర్తితో మనమంతా దేశభక్తి కలిగి ఉండాలన్నారు. రెబ్బెన మండలం ఎంపీపీ జూమిడి సౌందర్య మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. జెడ్పిటిసి వేముల సంతోష్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్యం, సాహసం, పట్టుదల, కార్యదీక్ష, దేశభక్తి మొదలైన లక్షణాలను ప్రతి ఒక్కరు అచరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్వల శంకర్ అధ్యక్షత వహించారు. ఉపన్యాస పోపోటీలలో గెలుపొందిన విద్యార్థి ఎ సమీరకు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ కార్నాథం సంజీవ్కుమార్,, మండల పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల సత్యనారాయణ, సర్పంచ్ దుర్గం రాజ్యలక్ష్మి , సిఐ సతీష్కుమార్, నాయకులు పోటు శ్రీధర్రెడ్డి , వెంకటచారి , దుర్గం తిరుపతి , జూమిడి ఆనంద్ , కాంప్లెక్స్ హెచ్ఎం మొగిలి , డిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం రాజకమలాకర్రెడ్డి , పిఆర్టియు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, ప్రజాపాలన : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల నడ్డి విరుస్తున్నాయని, కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ, తీసుకుంటున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక కర్షక పోరుయాత్ర శనివారం జిల్లాలోని జోడేఘాట్ లో ప్రారంభమై జిల్లా కేంద్రానికి చేరుకుంది. జిల్లా కేంద్రంలోని కొమరం భీమ్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ అధ్యక్షతన ర్యాలీ గా వెళ్లారు. ఈ సందర్భంగా వివేకానంద చౌక్ లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని అన్నారు. “అచ్చే దిన్ అయే “ గా అని ప్రభుత్వం చెబుతున్నా నినాదం పేరుకె ఉందన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలించే విధంగా చట్టాలను తీసుకు వచ్చాయని దుయ్యబట్టారు. కరోనా సమయములో పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేసి కార్మిక చట్టాలను సవరించాలని ఇది ప్రజాస్వామ్యం అవశ్యం చేయడమేనని అన్నారు. కార్మిక చట్టాల విషయములో 8 సంవత్సరాల నుండి 56 జీవోలు సవరించాల్సి ఉన్నప్పటికీ రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసర సరుకుల చట్టాన్ని కూడా సహకరించాలని దీనివల్ల కార్పొరేట్లు నిత్యవసర సరుకులను ఇతర దేశాలకు సరఫరా చేసి కృత్రిమ కొరత సృష్టించే ఆవకాశం ఉందన్నారు. దీనివలన నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతు చట్టాలు వెనక్కి తీసుకోవాలని ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలో ఎంతో మంది రైతులు చనిపోయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వచ్చే నెల ఫిబ్రవరి 2 వరకూ కార్మిక కర్షక పోరు యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 20 పోరు జాతరలు బయలుదేరాయన్నారు. అంతకుముందు కళాకారులు ఆట పాటలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకురాలు త్రివేణి, సోమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడి శెల కార్తీక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, నైట్ ఎం రాజు, కోట శ్రీనివాస్, సీఐటీయూ అనుబంధ సంఘాల వివిధ నాయకులు ఉమాదేవి, శంకర్, వనిత, స్వరూప ప్రభాకర్, మహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ డెవలప్మెంట్ క్యాలెండర్ ఆవిష్కరణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : మైనారిటీ వెల్ఫేర్ నూతన క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీచే శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షులు ఏజాస్ ఆఫ్రిది అలీమ్, షరీఫ్, ఫెరోజ్ షకీల్, మునీర్, ఉస్మాన్, సిద్ధిక్ లు పాల్గొన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి ని ఈ ఏడాదిలోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సీఈలు మోహన్ కుమార్, రమేశ్, రఘునాథరావు, ఎస్ఇలు ఆనంద్, విజయభాస్కర్ రెడ్డి, ఉమాపతి రావు, సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై సమీక్షలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్, పంపుహౌజ్, నార్లాపూర్ – ఏదుల కాలువ, ఏదుల పంపుహౌజ్, ఏదుల–వట్టెం కాలువ, వట్టెం రిజర్వాయర్, వట్టెం–కర్వెన కాలువ, కర్వెన రిజర్వాయర్, కర్వెన–ఉద్దండాపూర్ కాలువ, టన్నెల్ పనులపై సీఎం సమీక్షించారు. ఉద్దండాపూర్ నుంచి ఎగువ ప్రాంతాలకు నీరందించే మార్గానికి సంబంధించి తుది డిజైన్లు రూపొందించాలని ఆదేశించారు. కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్, నెట్టెంపాడు పూర్తి చేయడం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 10 లక్షల ఎకరాలకు, జూరాలతో కలిపి 11.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం వెల్లడించారు.పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే మొత్తం మహబూబ్ నగర్ జిల్లా సస్యశ్యామలం అవతుందని అన్నారు. డిండి ప్రాజెక్టు పరిధిలోని కాల్వలు, రిజర్వాయర్ల పనులపై సీఎం సమీక్షించారు. పాలమూరు %--% రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పనులకు వెంట వెంటనే బిల్లులు చెల్లించడానికి తక్షణం రూ. 2వేల కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టుల పరిధిలో భూ సేకరణను పూర్తి చేసేందుకు నిర్వాసితులకు తక్షణం పరిహారం చెల్లించాలని నాగర్ కర్నూల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను సీఎం ఆదేశించారు. చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారం అందించి, వెంటనే భూ సేకరణ పూర్తి చేసి భూమిని నీటిపారుదల శాఖకు అప్పగించాలని చెప్పారు. బీహెచ్ఈఎల్ అధికారులతో సమావేశమై అవసరమైన మోటార్లను వెంటనే తెప్పించి, బిగించే పనులను చేపట్టాలని నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్కు సీఎం సూచించారు. విద్యుత్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రతి ఏడాది ముందుగా అన్ని చెరువులను నింపాలని చెప్పారు. మిషన్ భగీరథకు అవసరాలకు అనుగుణంగా అన్ని రిజర్వాయర్లలో కనిష్ఠ డ్యామ్ డ్రాయింగ్ లెవల్ను మెయింటెన్ చేయాలని సూచించారు.

## కోవిడ్ నిబంధనలతో పాఠశాలలు పునఃప్రారంభం

**జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : తరగతి గదులను పూర్తిగా శానిటేషన్ చేయాలని జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పి కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీలు ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలని వివరించారు. నాన్స్టాటెడ్ జడ్పీ పనులు రద్దు చేశామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు.ఇంటింటికీ ఇంకుడు గుంత తప్పనిసరిగా తవ్వించాలన్నారు. స్థాయి సంఘాల సమావేశాల్లో అధికారులకు దిశానిర్ధేశం చేశారు. కోవిడ్ నిబంధలను పాటిస్తూ వచ్చే నెల నుంచి బడులు ప్రారంభిస్తున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ తెలిపారు. అప్పటిలోగా ప్రతీ తరగతి గదిని శానిటేషన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా లాక్డౌన్ తర్వాత పాఠశాలలు ప్రారంభం కానునందున విద్య, ఆరోగ్యశాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని సునీతారెడ్డి తెలిపారు. ఇప్పటికే ప్రతీ మండలానికి రూ. 10లక్షల నిధులు పాఠశాల మరమత్తులకు కేటాయించామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి మంజూరైన 1.15 కోట్ల నిధులతో పారిశుధ్యం, తాగునీటికి ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీటి వనరుల బలోపేతానికు ఇంకుడు గుంతల తవ్వడానికి, చిన్ననీటి జలాశయాలు ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీటి ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్యం పనులకు ఆర్థిక సంఘం నిధులు వినియోగిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగు పరుచాలని అధికారులకు సూచించారు. అమ్మ ఒడి పథకంలో మహిళలు గర్భం దాల్చిన 54 రోజుల్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నీటి ట్యాంకులు నెలకు మూడు సార్లు శుభ్రం చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఇచ్చే సబ్సిడీ పథకాల వారికి చేరేల ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు చేయాలని అన్నారు. ఉమ్మడి జిల్లాలో మంజూరైన జడ్పీ పెండింగ్పనులన్నీ ఇప్పటికే రద్దు చేసినట్లు గుర్తు చేశారు. అంతకు ముందు వ్యవసాయ స్థాయిసంఘం చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయం పై చర్చించారు. సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. నాబార్డు నిధులతో మంజూరైన గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ లు అవసరమున్న చోట నిర్మించాలని అన్నారు. పశువులకు కొత్తగా సోకుతున్న రోగాలకు మందుల కోసం ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించారు. అలాగే మహిళా శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమంపై స్థాయి సంఘాల చైర్ పరన్స్ సుజాత, చౌహాన్ అరుణ దేషు అధ్య క్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీఈఓ ఉష, జడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ న్యాయ సలహాదారుడుగా మద్ది శ్రీనివాసరెడ్డి నియామకం

పాలేరు జనవరి 23 ప్రజా పాలన : ఖమ్మం జిల్లా భారతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ(%దీ×ూ%) ఖమ్మం జిల్లా న్యాయ సలహాదారుడుగా ప్రముఖ న్యాయవాది, రూరల్ మండలం గోళ్ళపాడు కు చెందిన మద్ది శ్రీనివాసరెడ్డి నియామకం అయ్యారు. ఐఎసై, బిఐఎస్, అగ్మార్క్,హాల్ మార్క్ సంబదిత వస్తువులు నాణ్యతా ప్రమాణాల కేసులను కేంద్ర ప్రభుత్వం(విశాఖ పట్టణం బ్రాంచ్ పరిధ్గిలోని ఖమ్మం) కోసం వాదించనున్న మద్ది (శ్రీనివాస్ రెడ్డి)దీనితో ఆయన్ని పలువురు అభినందించారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 24, జనవరి 2020


# పౌర హక్కులకై పోరు సల్పాలి

గుజరాత్‌లో 2002లో మైనారిటీలకు వ్యతిరేకంగా హింసాకాండ చెలరేగుతున్నపుడు జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతూ తనను కలిసిన ప్రతినిధి బృందంతో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ ఒక వ్యాఖ్య చేశారు. 'గుజరాత్‌లో రాజ్యాంగం పనిచేయడం లేదు.' అని ఆనాడు వ్యాఖ్యానించినపుడు నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నారు. ఇప్పుడు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత, మోడీ ప్రధానమంత్రిగా ఏడేళ్ళ పాలన సాగిన తర్వాత ఇప్పుడు కూడా మనం అదే మాట (దేశంలో చాలా ప్రాంతాల్లో, రాజకీయ వ్యవస్థలో వివిధ విభాగాల్లో రాజ్యాంగం పనిచేయడం లేదు) అనుకోవాల్సి వస్తోంది. ఈనాడు మనం 72వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ నేపథ్యంలో పౌరుల ప్రాథమిక హక్కులకు (వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛ, నలుగురితో సమావేశమవడం) ఏం జరుగుతోందో చూడాల్సి వుంది. ప్రస్తుతం, బెయిల్ అవకాశాలు కూడా లేకుండా వందలాది మంది ప్రజలు జైళ్ళలో మగ్గుతున్నారు. ఎందుకంటే వారు చట్టవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) చట్టం (యుఎపిఎ), ఇతర దేశద్రోహం వంటి ప్రమాదకరమైన చట్టాల కింద ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారు నేరస్తులు లేదా తీవ్రవాదులు కాదు. రాజకీయ, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, కమెడియన్లు మాత్రమే. వారిలో 16 మంది మేధావులు, లాయర్లు, విద్యావేత్తలు వున్నారు. భీమా కోరెగావ్ కేసులో యుఎపిఎ కింద వీరందరూ అరెస్టయ్యారు. ఈశాన్య ఢిల్లీలో చెలరేగిన మతోన్మాద హింసాకాండలో 19 మంది విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, కార్యకర్తలను యుఎపిఎ కింద బూటకపు ఆరోపణలతో ఇరికించారు. ఉత్తరప్రదేశ్ లోని 'లవ్ జిహాద్' ఆర్డినెన్స్‌లో 49 మంది జైలు పాలయ్యారు. మథురలో కప్పన్ వంటి జర్నలిస్టులు, మణిపూర్‌లో మరో ముగ్గురు సీనియర్ జర్నలిస్టులు యుఎపిఎ కింద అరెస్టయ్యారు. కమెడియన్ మున్వర్ ఫరూకీ అరెస్టయి ఇండోర్ జైల్లో వున్నారు. రాజ్యాంగంలో కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛా హక్కును అణచివేస్తున్నారు. యుఎపిఎ అనేది క్రూరమైన చట్టం, బెయిల్ రావడం చాలా కష్టం. 2008 నవంబరులో ముంబయిలో తీవ్రవాద దాడి జరిగిన నేపథ్యంలో బెయిల్‌కు సంబంధించి కఠినమైన నిబంధనలను ప్రవేశ పెట్టేందుకు చట్టాన్ని సవరించింది యుపిఎ ప్రభుత్వమేనని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. శాంతి భద్రతల పరిధిలో రాష్ట్రాల హక్కులను ఆక్రమించే జాతీయ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఎన్ఐఎ) ఏర్పాటు కూడా ఆ కాలంలో జరిగినదే. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం యుఎపిఎ, ఎన్ఐఎ చట్టాలను మరింత కఠినంగా చేసేలా, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా మరిన్ని సవరణలు తీసుకు వచ్చింది. రాజ్యాంగంలో పేర్కొన్న అధికారాల విభజనలో న్యాయ వ్యవస్థకు స్వతంత్ర పాత్ర ఇచ్చారు. కానీ అది నేడు దారుణంగా దెబ్బ తింటోంది. పౌరుల ప్రాథమిక హక్కులు, వారి వ్యక్తిగత స్వేచ్ఛ ఉల్లంఘనలో భాగం కావడమనేది రాజ్యాంగ కోర్టు (సుప్రీంకోర్టు) దగ్గర నుంచే మొదలైంది. సుప్రీంకోర్టు క్రమేణా ప్రభుత్వ (ఎగ్జిక్యూటివ్) కోర్టుగా మారుతోంది. 2019 ఏప్రిల్‌లో, వతాలి జడ్జిమెంట్‌లో యుఎపిఎ కింద బెయిల్ దరఖాస్తులను పరిశీలిస్తూ సుప్రీం కోర్టు, ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)లో పేర్కొన్న ఆరోపణలు, అభియోగాలు సరైనవేనని, అవి నిజం కాదని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత లేదా భారం నిందితుల పైనే వుందని కోర్టులు భావించాలని పేర్కొంది. దీంతో యుఎపిఎ కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి బెయిల్ రావడం మరింత అసాధ్యమైంది. భీమా కోరెగావ్ కేసు లోని ముగ్గురు నిందితులకు బెయిల్‌ను తిరస్కరిస్తూ ఇటీవల ముంబయి హైకోర్టు ఈ తీర్పునే ఉటంకించింది. బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో రాజ్యాంగ సిద్ధాంతాలు లేదా నిబంధనలు అమలవడం లేదు. ముఖ్యంగా ముస్లింల విషయంలో అస్సలు అమలు కావడం లేదు. రోడ్డు మీద ఒక హిందూ యువతితో ముస్లిం యువకుడు నడిచి వెళుతుంటే ఏ హిందూత్వ సంస్థ అయినా ఫిర్యాదు చేసినట్లైతే వెంటనే ఆ ముస్లిం యువకుడిని పట్టుకుని జైల్లో వేయవచ్చు. మున్వర్ ఫరూకీ హిందూ దేవతలను అవమానించారనడానికి, మతపరమైన మనోభావాలను గాయపరిచారనడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు లేవని పోలీసులు నమోదు చేసినా అతను మూడు వారాలుగా ఇండోర్ జైల్లో వున్నాడు. ఆ కేసులో ఫిర్యాదు చేసింది స్థానిక బిజెపి ఎంఎల్ఎ కుమారుడు. ఆ రిట్ ఇంకా నడుస్తోంది. హిందూత్వ గ్రూపు, పోలీసులు, కోర్టు అన్నీ ఒకేరకంగా వ్యవహరించాయి. ఇలా పౌరుల హక్కులపై దాడులు వారి జీవితం, స్వేచ్ఛ వంటి రంగాల నుండి ఇతర రంగాలకు కూడా విస్తరించింది. ఆహారపు హక్కు, పని హక్కు, ఆరోగ్య, విద్యా రంగాల్లో సమాన హక్కులు వంటివన్నీ కూడా తీవ్రమైన దాడులకు గురవుతున్నాయి. కరోనా మహమ్మారి, మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అసమానతలను ఆకలిని, నిరుద్యోగాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ప్రపంచ ఆహార సూచీ-2020లో 107 దేశాల్లో భారత్ 94వ స్థానానికి దిగజారింది. 2019 డిసెంబరుతో పోలిస్తే, 2020 డిసెంబరులో కోటీ 70 లక్షల మంది నిరుద్యోగులయ్యారని సిఎంఐఇ పేర్కొంది. నిరుద్యోగం రేటు 9.1 శాతానికి పెరిగింది. కరోనాతో దుర్భర పరిస్థితులు నెలకొన్న ఈ సమయం లోనే కొంతమంది బడా వ్యాపారస్తుల ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా పెంచి పోషిస్తోంది. 2020 సంవత్సరంలో కోటీశ్వరుల జాబితా (డాలర్లలో) కొత్త పుంతలు తొక్కింది. సెప్టెంబరు 2020తో ముగిసిన త్రైమాసికానికి కార్పొరేట్ రంగం లాభాల బాటలో పయనించింది. 4,234 కంపెనీల వార్షిక ఆర్థిక నివేదికలను చూస్తే లాక్‌డౌన్ సమయంలో కూడా అసాధారణ రీతిలో లాభాలు సాధించాయి. 569 శాతం స్థూల లాభాలు పెరిగాయి. 50 శాతం కంపెనీలు సెప్టెంబరు త్రైమాసికంలో తమ వేతనాల బిల్లుల్లో కోత విధించారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే గతేడాది వేతనాల వ్యయం తక్కువగా వుంది. 70 శాతం లిస్టెడ్ కంపెనీల్లో వేతనాలు తగ్గాయి. భారీగా లాభాలు, వేతనాల్లో కోతలు ఇదీ వర్గ దోపిడీ ఉధృతికి మరో పార్శ్వం. హిందూత్వ నయా ఉదారవాద వ్యవస్థను బలవంతంగా అమలు చేసేందుకు పౌరుని రాజ్యాంగబద్ధమైన ప్రతి హక్కు అణచివేతకు గురవుతోంది. డాక్టర్ అంబేద్కర్ ఇలా హెచ్చరించారు. "రాజ్యాంగం మంచిదే అయినా, అమలు చేసే వారు సరిగా లేనప్పుడు అది 'చాలా చెడ్డ'దిగా మారవచ్చు" అని పేర్కొన్నారు. 'చాలా చెడ్డ' వారు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారు. పౌరుల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరు సల్పాలని రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మనందరం కృతనిశ్చయులవుదాం. రైతుల ట్రాక్టర్ పరేడ్ ఈ పోరాటాన్ని ప్రతిఫలిస్తుంది. రాజ్యాంగాన్ని బలహీన పరుస్తున్న హిందూత్వవాదులను ఓడించేందుకు రాజకీయ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్ళడం అనివార్యం.

# మన తల్లుల గాథలే ఈ దేశ చరిత్రలు



అన్యాయంపై సివంగిలా ఎదిరించిన కారంచేడు అలిసమ్మలు మా అమ్మలు. ఐలవ్వలు, మల్లవ్వలు, అచ్చమ్మలు ఓడి గెలిచిన జీవితా లను చరిత్ర కెక్కించాలి. శ్రామిక వర్గం తల్లుల, గురించి, మాక్సింగోర్కీ అమ్మల గురించి ఎవ్వరు రాయాలి? వాళ్ళ బిడ్డలుగా మనమే రాయాలి. వాళ్ళు మంచికి, మానవత్వానికి అన్నం పెట్టారు. వారి త్యాగాల చరిత్ర తలకెత్తుకోవాలి. అటువంటి అమ్మలలో ఒకనొక త్యాగమూర్తి బొగిల్ల అచ్చమ్మ. పాటలు పాడే జయరాజుకు అమ్మ. మానుకోట దగ్గర బయ్యారం ఆ అవ్వది. తెల్సుకోవాల్సిన సందర్భం ఇది. ఏదో ఒక పోరాటం ఎంతో కొంతకాలం కొందరు చెయ్యవచ్చు. కాని సుదీర్ఘ పోరాటం ఎల్లకాలం చేయడం చాల కష్టం. జీవితమంతా చెమట తీయడం బతుకుపెట్టే పరీక్షలకు తట్టుకుని నిలబడడం అతికష్టం. ఆమె నెత్తికి చమురు ఎరగలేదు. ముగ్గుబుట్టలాంటి తల కష్టం తప్ప ఏనాడు సుఖమెరుగని అచ్చవ్వ జనవరి 13న బోగి పండుగ నాడే మరణించింది. ఆ అవ్వకు పిల్లలు లేరు. కాని తన సొంత చెల్లెలయిన చెన్నమ్మ కొడుకు జయరాజును తన కన్న కొడుకుగా పెంచింది. చేపలు పట్టడం, చేపలు అమ్మడం, నాటు పని, కూలి పని చేస్తూ ఇంటిని నడిపింది. ఏటి బలుపాలు తెచ్చి, చెక్కపలక మీద బొగ్గుఆకు పసరు కలిపి తనే రుద్ది ఆరిన తర్వాత అక్షరాలు నేర్పింది. మానుకోట దొరల దుర్మార్గాలను విప్పి చెప్పింది. అక్కడి మనుషులకే కాదు, అక్కడి కంకరరాళ్ళు పోరాట ఆయుధాలు, వీరులను కాపాడిన చెట్టు పుట్ట గుట్టలకు కూడా చరిత్ర ఉంది. అట్టి చరిత్ర ఉద్యమ పాఠాలు (పాటలు) కూడా నేర్పింది అవ్వ. దేగ భయానికి పిల్లలను కోడి తన రెక్కల కింద దాచినట్లు, జయరాజును ఇద్దరు తల్లులు కాపాడుకున్నారు. దోపిడికి వ్యతిరేకంగా ప్రశ్నించే ధైర్యాన్ని ఇచ్చారు. మాటలను మాలకట్టి పాట పాడే వొడుపు నేర్పారు. దొరోడి సవాల్‌కు జవాబులు నేర్పారు. ఆగడాలు ఆగట్లేదని అడివిలోకి అన్నగా పంపారు. కానీ... ఏరోజు ఏవార్త వినవలసి వస్తుందోనన్న కలత నిద్దుర లేని రాత్రులెన్నో... కంటి మీద కునుకు పట్టిన వెంటనే ఒళ్ళంతా భయం, తామరాకులా... వణుకు, అంతలో ఎవ్వరో ఒకరు వచ్చి జయరాజన్న పాటల పెట్టెను తెచ్చి చాటుగా వినిపించేసరికి కాసింత సంబరం, బతికే ఉన్నాడనే భరోసా... ఏడన్నా నాబిడ్డ కనిపిస్తాడని! తునికాకు ఏరడానికి అడవికి వెళ్లేది. కొడుకు కనపడలేదు. కాని అడవంతా తిరిగిన అవస్థలే... గుర్తుకొస్తున్నాయి. ఊళ్ళల్లో రాత్రిపూట వేసిన పోస్టర్లు చూసి అవ్వ లారీలల్ల తన కూలీ ముతాలతో కల్సి చేతిలో ఎర్రజెండ, సంకన సద్దిమూట పట్టుకొని ఆశగా సభ దగ్గరికి వచ్చేది. కొడుకుల పాటలు, ఆటలు చూసి కన్నీళ్ళను తుడుచుకొంటూ భయంతోనే నిత్యం బతికింది అవ్వ. కోడుకా పైలం అంటూ జగర్తా రా అంటూ బువ్వ తిన్నవా అంటూ ముద్ద తినిపించి బువ్వ ముద్దనే మరచిన అచ్చవ్వ. కష్టజీవుల రాజ్యం కోసం కూలీ పోరాటాలు జీతగాల్ల పోరాటాలు, తునికాకు పోరాటాల్లో పాల్గొంది. జయరాజును అరెస్టు చేసి సంకెళ్లు వేసి వీధుల్లో తిప్పినా సంకల్పం వదలలేదు కదమ్మా! ఇనుప కడ్డిల నడుమ లాఠీలతో చితకబాదినా ఇంచుకూడా ఎర్రజెండను దించలేదు కదమ్మా! శిఖరమంత ఎత్తు నీ త్యాగం సంద్రమంత లోతు నీ ఆదర్శం పట్టుచీర ఎరుగదు పరుపులంటే తెలవవు, తాకట్టులో పుస్తెలు, చిరిగిన బట్టలు, చెదిరిన బతుకులు అతుకుల బొంతలు మా కాపురాలు. ఇదే మా అమ్మలు వేసిన పునాది రాళ్లు. కొందరికి ఏడుతరాల ఆస్తులిస్తే.. మమ్ముల్ని ఏలు పట్టుకుని ఉద్యమకారులుగా తీర్చిదిద్దిన ఘనత అవ్వది. ఆ పునాదుల నుంచి వచ్చినవే జయరాజు ఉద్యమ పాటలు, ప్రకృతి గీతాలు. మా ఉద్యమాల కన్నతల్లులు, వాళ్ల జ్ఞాపకాలు ఒక విప్లవం తెలంగాణ పాట సంప్రదాయం బిడ్డల కండగా అన్యాయంపై సివంగిలా ఎదిరించిన కారంచేడు అలిసమ్మలు మా అమ్మలు. ఐలవ్వలు, మల్లవ్వలు, అచ్చమ్మలు ఓడి గెలిచిన జీవితా లను చరిత్ర కెక్కించాలి. బతుకు పోరాటంలో గాలికి పోవాల్సిన అచ్చవ్వలు పోరాడి గెలిచిన తీరు పాఠం కావాలి. వాళ్లు వందలాది పోరాటాల్లో గెలిచి నిలిచారు. ఆ తల్లుల జ్ఞాపకాలు మనల్ని వెంటాడాలి. కష్టాలు వాళ్లని వెంటాడినప్పుడు చిరునవ్వుతో ఎదిరించి నిలిచిన తీరు గుర్తుంచుకోవాలి. ఉద్యమ వీరులగన్న వీరమాతల గర్భసంచికి దండాలు పెట్టాలి. ఉద్యమ పురుటి గడ్డకు అంటిన రక్తం మరకల వెలుగులు రేపటి చరిత్రకు కాగడాలు కావాలి. పోరాడి గెలిచిన మన తల్లుల చరిత్ర చదివి దోపిడి వర్గాలు బిత్తరపోవాలి. ప్రతి పోరాట వీరుని తల్లి చరిత్ర సామూహికంగా మళ్లీ మళ్లీ మనం పాడుకోవాలి. మన చరిత్ర కన్నా! మనని కన్న తల్లుల చరిత్ర వాళ్ళ బిడ్డలుగా మనమే రాయాలి. వేలాది అమ్మల చరిత్రగాథలు ఉద్యమాల గనిలోం చి మారుమోగాలి. మన తల్లుల చరిత్రలే.. ఈ దేశ చరిత్రలుగా వెలుగొందాలి.

**భూపతి వెంకటేశ్వర్లు**
**( మానుకోటలో అచ్చవ్వ సంస్మరణ సభ సందర్భముగా)**

# నేతాజీ పేరిట మళ్లీ తృణమూల్, బిజెపి హడావుడి, వాస్తవాలు

భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత కూడా ఎందరో గొప్ప నేతలు వున్నా దాన్నే పేరుగా నిలుపుకున్న ధీమంతుడు సుభాష్ చంద్రబోస్ ఒక్కరే. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ నాయకత్వాన్ని ధిక్కరించి నిలదొక్కుకున్న నేత ఆయన. బ్రిటిష్ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకమైన ఐసిఎస్ చదివి కూడా అన్నీ వదులుకుని స్వాతంత్ర్య పోరాటంలో దూకారు. గాంధీజీ విధానాలతో విభేదించి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేసి గెలిచారు. అప్పట్లో ఆయనకు కమ్యూనిస్టులు ఇతర అభ్యుదయ వాదుల మద్దతు లభించడం అందుకు కారణమైంది. అయితే ఆ విజయం తర్వాత ఆగ్రహించిన గాంధీజీ కాంగ్రెస్‌లో సంక్షోభం సృష్టించడంతో సుభాష్ చంద్ర బోస్ రాజీనామా చేసి బయట పడ్డారు. ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించారు. 1940లలో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నాజీ జర్మనీకి బ్రిటన్ శత్రు దేశం గనక ఆ దేశం సహాయంతో భారత దేశాన్ని విముక్తి చేయొచ్చని ఒక అవాస్తవమైన ఆలోచన చేసి హిట్లర్‌తో చేతులు కలిపారు. నక్క జిత్తులకు మారుపేరైన నాజీ హిట్లర్ తన దగ్గరున్న భారతీయ ఖైదీలను బోసుకు అప్పగించారు. వారితో రెండవ ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఎ) ఏర్పడింది. అంతకు ముందే జపాన్ సహాయంతో ఏర్పడిన మొదటి ఐఎన్ఎ కొంత నీరసపడి వుంటే దానికి కొత్త ప్రాణం పోశారు. ఇంకా అనేక మంది దేశభక్తులను చేర్చుకున్నారు. ఆగేయాసియా లోని సింగపూర్‌లో స్థావరం ఏర్పాటు చేసుకుని బ్రిటన్‌పై పోరాడేందుకు సన్నాహాలు చేసుకున్నారు. ఈ క్రమంలో 1945 ఆగష్టు 18న విమానంలో బయలుదేరిన నేతాజీ పార్మోజా దీవి (ఇప్పటి తైవాన్)లో మరణించారు. జపాన్‌కు చెందిన తనోషీ యోషీమా నాయకత్వం లోని సైనిక వైద్య బృందం అన్ని పరీక్షలు జరిపి మరణించినట్టు ప్రకటించింది. ఆయన అంత్యక్రియలు నిర్వహించి చితాభస్మాన్ని భద్రపర్చారు. అయితే ఆ ప్రమాదంలో ఆయన మరణించలేదనీ, ఉత్తర ప్రదేశ్ దగ్గర సాధువు రూపంలో జీవించి వున్నారని అప్పట్లో ఒక వదంతి బయలుదేరింది. ఈ కథలు సజీవంగా వుంచేందుకు పాలక పక్షాలు చేయగలిగినంతా చేస్తూనే వస్తున్నాయి. నేతాజీ సహాయకుడైన ఉత్తమచంద్ మల్హోత్రా ఆయనను గుర్తించాడని చెబుతుంటారు. ఆ సాధువు ఎప్పుడూ బయటకు వచ్చేవాడుకాదనీ, ఏదో నిగూఢంగా ప్రవర్తించేవాడని ఏవేవో కధనాలు... గాంధీజీ అంత్యక్రియలకు హాజరైనాడని మరో కథనం...ఇదంతా తెలిసి కూడా మొదటి ప్రధాని నెహ్రూ కావాలనే ఈ విషయంలో ఆసక్తి చూపకుండా తొక్కిపడుతున్నాడని ఆరోపణలు. తాను రష్యాలో వున్నాననీ తప్పించుకోవడానికి సహాయపడాలని నేతాజీ రాసిన లేఖకు కూడా నెహ్రూ స్పందించలేదనేంత వరకూ ఈ ఆరోపణలు వెళ్లాయి. దీనిపై నెహ్రూ ప్రభుత్వం 1956లో షా నవాజ్ కమిషన్‌ను నియమించింది. విస్తృతంగా విచారణలు జరిపిన మీదట ఆ కమిషన్ నేతాజీ మరణించాడని నిర్ధారించింది. తర్వాత కూడా ఈ ప్రచారాలు ఆగకపోవడంతో ఇందిరాగాంధీ ప్రభుత్వం 1970లో జస్టిస్ ఖోస్లా కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ కూడా అనేక మందిని విచారించి అనేక పర్యటనలు జరిపి నేతాజీ మరణించినట్టు నిర్ధారించింది. 1977లో జనతా ప్రభుత్వం ఏర్పడినప్పుడు పార్లమెంటు సభ్యుడైన సమర్ గుహా నేతాజీ బతికి వున్నట్టు ఒక చిత్రం విడుదల చేశారు. అది ఆయన సోదరుడైన శరత్ చంద్రబోసుదని బెంగాలీ పత్రికలు పోలికలతో సహా ప్రకటించాయి. ఆ తర్వాతి కాలంలో నేతాజీ చితాభస్మం తెప్పించి నదుల్లో విలీనం చేశారు. వాజ్‌పేయి నాయకత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం 2000లో జస్టిస్ ఎంఎస్ ముఖర్జీ కమిషన్‌ను నియమించినా వారు కూడా తేల్చిందేమీ లేకపోయింది. నరేంద్ర సిక్దర్ అనే పాత్రికేయుడు ఒక అఫిడవిట్ సమర్పించారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలి వ్యవస్థాపక బృందంలో ఒకరైన వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ కుమారుడు నిఖిల్ చటోపాధ్యాయ తను నేతాజీని రష్యాలో కలుసుకున్నానని తనతో చెప్పినట్టు ఆ అఫిడవిట్‌లో వుంది. మరి నేతాజీ ఇండియాకు ఎందుకు రాలేదంటే నెహ్రూకు భయపడటం వల్లనట. ఈ విషయం నెహ్రూ సన్నిహితుడైన కృష్ణమీనన్ కూ తెలుసట. అలాగే నేతాజీ యుద్ధ నేరస్తుడుగా రష్యాకు పట్టుకుపోయారని నెహ్రూ సంతకం లేని లేఖలో బ్రిటిష్ ప్రధాని అట్లీకి రాశారని మరో కథ. వినడానికే విడ్డూరంగా వుండే ఈ కబుర్లపై వాజ్‌పేయి ప్రభుత్వం కూడా స్పందించలేదు. వారు నియమించిన 'ముఖర్జీ కమిషన్'... నేతాజీ ఆ రోజున విమాన ప్రమాదంలో మరణించలేదని అయితే సరిగ్గా ఏం జరిగిందనేది చెప్పడానికి ఆధారాలు లేవని నివేదించింది. ఆయన మరణించాడనే భావిస్తున్నట్టు 2013లో ప్రభుత్వం మే 7న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పింది. నేతాజీ సైన్యంలో పని చేసిన కెప్టెన్ లక్ష్మీ సెహగల్ కూడా ఆయన మరణించారనే చెప్పడం ఈ వ్యాసరచయిత చాలా సార్లు విన్నారు, అనువదించాం కూడా. ఇంతజరిగిన తర్వాత మరోసారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రమాద మరణంపై ఈ కథనాలకు సంబంధించిన 64 ఫైళ్లను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 2015లో ఎన్నికల ముందు విడుదల చేశారు. ప్రధాని మోడీ కూడా ఫైళ్లు రోజుకు కొన్ని చొప్పున బయటపెట్టారు. నేతాజీ కుటుంబ సభ్యులను విందుకు పిలిచి మరీ కొన్ని ఫైళ్లు చేతిలో పెట్టారు. బెంగాల్ ఎన్నికల్లో ఉపయోగపడుతుందనే కేంద్రరాష్ట్రాలు ఈ చర్య తీసుకున్నట్టు మీడియాలో వ్యాఖ్యలు వచ్చాయి. ప్రతిపక్షాలు కూడా అదే విమర్శ చేశాయి. ఇప్పుడు కూడా ఎన్నికల ముంగిట్లో అదే ప్రహసనం పునరావృతం అవుతున్నది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో మమతా బెనర్జీ కూడా నేతాజీ స్మరణ ఉధృతం చేశారు. బెంగాలీలు నేతాజీని ఎంతగానో ప్రేమిస్తారు గనక వారి మనోభావాలు చూరగొనేందుకు వేసిన తెలివైన ఎత్తుగడగా పత్రికలు అభివర్ణించాయి. అయితే ఆ ఫైళ్లలో కొత్తగా బయటపడిన విషయాలు ఏమీ లేవని కూడా దాదాపు అందరూ అభిప్రాయం వెలిబుచ్చారు. నేతాజీ బతికే వున్నాడన్న సందేహాన్ని వ్యక్తం చేసే బంధువుల లేఖలు, అమెరికా బ్రిటన్ గూఢచారి సంస్థల అనుమానాలు మాత్రమే ఈ ఫైళ్లలో వున్నాయి. ఈ ఫైళ్లను చూసిన తర్వాత కూడా నేతాజీ ప్రమాదంలో మరణించలేదని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు దొరకలేదని తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి అయిన నేతాజీ మేనకోడలు కృష్ణబోస్ అప్పట్లో వ్యాఖ్యానించారు. ప్రమాద వార్తల తర్వాత కూడా ఆయన బతికి వున్నాడని చెప్పే ఆధారాలు ఏవైనా చూపిస్తే అప్పుడు నమ్ముతానని ఆమె అన్నారు. వాస్తవానికి బతికి వున్నాడని అనుకున్నవారి లేఖలు కథనాలు మాత్రమే ఇందులో వున్నాయి తప్ప అందుకు ఆధారాలు లేనేలేవు. బ్యాంకాక్ నుంచి ఒక ప్రసార వ్యవస్థలో మాట్లాడాడని కొందరు రాస్తే - పెకింగ్ రేడియో నుంచి రోజూ నేతాజీ మాట్లాడతాడని సాయంత్రం ఒక వాక్యం వినిపించేదని ఆయన బంధువు శిశిర్ బోస్ అప్పట్లో చెప్పారు. 1949లో బ్లిట్జ్ పత్రిక ఆయన బతికేవున్నట్టు అనుమానం వెలిబుచ్చుతూ ప్రచురించిన కథనం మరొకటి. నిజానికి బ్లిట్జ్ వారపత్రిక ఆ రోజుల్లో నిరాధార సంచలనాలకు పెట్టింది పేరు. తనకు నిర్దిష్టమైన ఆధారాలేమీ దొరకలేదని కూడా బ్లిట్జ్ నివేదికలో వుంది. కనుక మొత్తంపైన ఇవన్నీ కథనాలు, ఊహాగానాలే. ఒక్కటంటే ఒక్కటి కూడా ఇదమిద్దంగా ఫలానా వారు ఆయనను చూసినట్టు లేదా ఫలానా చోట వున్నట్టు చెప్పేవి కావు. కనుకనే 12 వేల పేజీలకు పైగా వున్న 64 ఫైళ్లను విడుదల చేసిన తర్వాత కూడా నూతన సమాచారం శూన్యం. కాని ఈ ఫైళ్ల విడుదలతో మళ్లీ కథలు ఊపందుకున్నాయి. నేతాజీ 1968లో బతికే వున్నాడని చాలా పత్రికలు 2016లో పెద్ద శీర్షికలు ఇచ్చాయి. ఈసారి స్టాలిన్‌ను తీసుకొచ్చారు. కొన్ని ఇంగ్లీషు పత్రికలు రాసిన కథనాల్లో నేతాజీ సహాయకుడైన సత్యనారాయణ్ సిన్హాతో మరెవరో ఆయనను చూసినట్టు చెప్పారని వుంది. సారాంశం చెప్పుకోవాలంటే విమాన ప్రమాదం తర్వాత సోవియట్ ప్రభుత్వం నేతాజీని సైబీరియాలో ఒక ఖైదులో వుంచిందట. అది కూడా ప్రపంచంలో అతి శీతలమైన యాకుత్సు లో 45వ జైలు గదిలో స్టాలిన్ ఆయనను బంధించాడట.



## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రా రెడ్డిని పరామర్శించిన ఎంపి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి అనారోగ్యం కారణంగా నగరంలోని ఒక ప్రవేట్ హాస్పిటల్ చేరారు. విషయం తెలసిన వెంటనే చేవెళ్ల ఎం.పి. డాక్టర్ రంజిత్ రెడ్డి శనివారం హాస్పిటల్ కి వెళ్లి రాంచంద్రారెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి రాంచంద్రారెడ్డి రెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరడం జరిగింది.

## ఆదర్శ పాఠశాల కేర్ టేకర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం:ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్



వెల్గటూర్, జనవరి 23 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం కుమ్మర పల్లె ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహమునందు మహిళా కెర్ టెండర్ అవసరం ఉంది అని ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మహిళాఅభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కట్ల శ్రీనివాస్ తెలిపారు.కేర్ టేకర్ విద్యార్హత ఏదైనా డిగ్రీ పాస్, బి.ఈ.డి అర్హత కలిగి ఉండాలి అని ఉద్యోగానికి 6720 జీతం ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు పాఠశాల సమయములో ఈనెల 29 జనవరి 2021 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 984820374 నంబరు ను సంప్రదించగలరు అని ప్రిన్సిపాల్ కట్ల శ్రీనివాస్ తెలియజేశారు.

## రామిడి కళావతి వర్ధంతి సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం

బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ నివాసులు కీ,,శే రామిడి కళావతి గారి వర్ధంతి జ్ఞాపకార్థంగా ఆమెను స్మరించుకుంటూ పదిమందికి సహాయం చేయాలనే సేవాధృక్పథంతో వారి కుమారుడు అల్మాస్ గూడ మాజీ సర్పంచ్,బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ తెరాస అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, వారి కుటుంబ సభ్యులు "రామిడి కళావతి సేవా ట్రస్ట్" ఆధ్వర్యంలో నాదర్గుల్ మాతృదేవోభవ ఆశ్రమంలోని అనాధ,మానసిక వికలాంగు లందరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామిడి కుటుంబసభ్యులు,ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి,ఆశ్రమసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి అమలు చేయాలి

### ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల, పబ్లిక్ సెక్టార్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యవేదిక..మధిర



మధిర,జనవరి 23, ప్రజాపాలన : రాష్ట్రప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయకుండా పీఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పబ్లిక్ సెక్టార్ మరియు కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మధిరలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో స్థానిక తహసిల్దార్ వారి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన జేశారు.ఈ సందర్భంగా లిపి వినోద్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ఆర్. లక్ష్మణరావు, వై.కోటా రెడ్డి, ఫణీంద్ర కుమారిలి, మాట్లాడారు."2018 మే 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులతో చర్చలు జరిపి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఉన్న అసంతృప్తిని గుర్తించి పీఆర్సీ నివేదికను వెంటనే పబ్లిక్ డొమైన్ లో పెట్టి ప్రజలకు అందుబాటులో ఉంచాలని , ఈ నెలాఖరులోగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్ తో 1/7/2018 నుండి నూతన వేతనాలు అమలు చేయాలని , 2018 మే 16 న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు". ఉద్యోగ ఫ్రెండ్లీ అని చెప్పిన ప్రభుత్వం వారికి సంబంధించి ఈ ఏడు సంవత్సరాలలో చేసిందేమీ లేదన్నారు.ప్రక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో ఉద్యోగుల సమస్యల కోసం ఆ ప్రభుత్వం కృషి చేస్తుంటే అటువంటి ప్రయత్నం మన రాష్ట్రంలో జరగకపోవడంతో ఉద్యోగులు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు.

**ఐక్య వేదిక రాష్ట్ర స్టీరింగ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి**

సమస్యల సాధన కోసం ఈరోజు హైదరాబాద్ లోని ధర్నాచౌక్ ముందు ఒక రోజు నిరాహార దీక్ష చేస్తున్న రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకుల అక్రమ అరెస్ట్ను ఖండిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు ప్రకటించారు సమస్యలను పరిష్కరించకపోగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వారిని అరెస్టు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి ఆంజనేయులు, భీమ శంకర రావు, వీరయ్య , రామారావు, ఎస్ వెంకటేశ్వరరావు, %జష్ర%. వెంకట్రావు , కర్నాటి కృష్ణారావు , ఆర్ .రమేష్, స్వర్గం శ్రీనివాసరావు , వి. సాంబయ్య, జాన్ కాంతారావు, సీనియర్ నాయకులు బి.వి. రాజేశ్వరరావు, మీరా ఖాన్, తలుపుల సాంబయ్య, బోజెడ్ల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి



శేరిలింగంపల్లి, ప్రజాపాలన : శేరిలింగంపల్లి నియోజకవర్గం,మియపూర్ క్రాస్ రోడ్ చౌరస్తాలో బీజేపీ యువ మోర్చా శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కుమ్మరి జితేందర్ ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ ,స్వతంత్ర సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఆంగ్లేయుల పరిపాలన నుంచి భరతమాత బానిస సంకెళ్ళను విముక్తం చేయుటకై అహింసాయుత మార్గమే కాకుండా శస్త్రఅస్త్రాలతో వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం కోసం పోరాటం సల్పారు. రక్తం చిందించి, దేశం కోసం సమర్పితులవ్వాలని దాని కోసం భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దాలని 'ఆజాద్ హింద్ ఫౌజ్' పేరుతో భారత జాతీయ సైన్యంను స్థాపించిన గొప్ప స్వతంత్ర సేనాని నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు. జులై 4, 1944 లో బర్మాలో భారత జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో "మీ రక్తాన్ని ధారపోయండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అని అయన చేసిన ఉత్తేజ పూరితమైన వ్యాఖ్యలు ఎంతో మందిని భారత స్వాతంత్ర పోరాటానికి పురిగొల్పినాయి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు గొప్ప దేశభక్తుడు. భారతజాతి స్వాతంత్రానికి ఆయన చేసిన నిస్వార్ధ సేవలను స్మరించుకుంటూ ఈసారి ఆ మహానుభావుడి 125వ జయంతిని దేశవ్యాప్తంగా "పరాక్రమ దినం" గా జరుపుకోబోతున్నాము. నేతాజీ 125వ జయంతి సందర్భంగా ఆయన ప్రవచించి, ఆచరించిన విధంగా మనమందరం కూడా స్వదేశీ స్ఫూర్తిని, శౌర్య పరాక్రమాలను నిర్మించుకోవాలి, అలాగే దేశ ప్రగతికి పాటుపడాలి అపుడే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకుడు రవి కుమార్ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ ,బీజేపీ మియపూర్ కార్పొరేటర్ అభ్యర్థి రాఘవేంద్రరావు, బీజేపీ జిల్లా కోశాధికారి రమేష్ సోమిశెట్టి ,బీజేపీ నాయకులు సమ్మెట ప్రసాద్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు, శ్రీధర్ రావు ,బీజేవైఎం రాష్ట్ర నాయకులు హరికృష్ణ ,చంద్ర మోహన్, హరి ప్రియ,బీజేపీ నాయకులు రవి గౌడ్,మహేష్ ముదిరాజ్, చందు,లక్ష్మణ్ ముదిరాజ్, మధు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సిద్దు, మధుసుధన్ రావు, నందు, నవీన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వెంకట్, శివ, మనోజ్, లక్కీ ,శ్రీకాంత్, కిరణ్ ,రాజు ఇతరులు పాల్గొన్నారు.

## బాలికలపై వివక్ష చూపరాదు

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : బాలికలపై వివక్ష దోపిడి వేధింపులు జరగడం బాధాకరమని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చైల్డ్ లైన్ సిబ్బంది పరిశీలనలో వచ్చిన సమాచారం ప్రకారం140కి పైగా బాల్యవివాహాలను నిలుపుదల చేయడం అభినందించాల్సిన విషయమని కొనియాడారు. బాల్య వివాహాలు చేయడంతో బాలికలు శారీరకంగా మానసికంగా కుంగిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యవివాహాలను నివారించాలంటే విద్య ఒక్కటే మార్గమని సూచించారు. బాల్య వివాహాలు నివారించడంలో చైల్డ్ లైన్ పాత్ర కీలకమని ప్రశంసించారు. బాల్యవివాహాల నిలుపుదలలో ఐసిడిఎస్ సిపిఎస్ రెవిన్యూ అధికారులు కార్యదర్శుల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. 1098 నంబర్ ను మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులను బాలికలను మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవి మురళి సి డి పి ఓ ఎస్ ఐ వీరన్న ఐ సి పి ఎస్ ఆంజనేయులు బిఎఫ్ ఇంచార్జ్ వెంకటయ్య బలహీన వర్గాల రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రాములు చైల్డ్ లైన్ సిబ్బంది బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ దేవ కుమారి అంగన్ వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రాల చెరువు సుందరీకరణ కావాలని మంత్రికి వినతి



బాలాపూర్ : ప్రజాపాలన : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ఎమ్ఎల్ఆర్ కాలనీకి పక్కన ఆనుకొని ఉన్న మంత్రాల చెరువు సుందరీకరణ కావాలని బీసీ సెల్ దిండు భూపేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు కలిసి మంత్రికి వినతి సమర్పించారు. భూపేష్ గౌడ్ మాట్లాడుతూ.... కాలనీలో ప్రత్యేకమైన పార్కు కోసం కాలనీలో తిరిగి రిజిస్ట్రేషన్లు, ఇళ్ల నిర్మాణ అనుమతి పునరుద్ధరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎంపీటీసీ, బీసీ సెల్ అధ్యక్షుడు భూపేష్ గౌడ్ మంత్రి గారి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. మంత్రి సబితా ఇంద్రా రెడ్డి సానుకూలంగా స్పందించి మంత్రాల చెరువు అభివృద్ధికి కోటి రూపాయల నిధులు కేటాయించినట్లు, అలాగే పార్కు కోసం 35 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు, ఇండ్ల నిర్మాణం అనుమతి వ్యవహారానికి సంబంధించి స్థానిక ఎమ్మార్వో తో వీలైనంత త్వరలో కాలనీవాసులను కలుపుకొని ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యను తొలగించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దిండు భూపేష్ గౌడ్ కాలనీవాసులు మంత్రికి అభినందనలు. తెలియజేశారు.



## గాంధారి మైసమ్మ దేవాలయం నిర్వాహణలో గిరిజన తెగల వర్గ పోరు

### ఆదిపత్యం కోసం మొకావంశస్థుల కుట్రలు- మొకావంశస్థుల తీరు పై నాయక్ పోడ్ వంశస్థులు జిల్లా అదికారులకు పిర్యాదు




మందమర్రి జనవరి 24 ప్రజాపాలన: మందమర్రి మండల పరిధిలోని గాంధారీ మైసమ్మ ఆలయం నిర్వాహణ విషయంలో నాయక్పోడ్ తెగ, మొకాశి వంశస్థుల మధ్య తలెత్తిన వివాదాలు చిలికిచిలికి పోలీసులకు, జిల్లా అదికారులకు ఫిర్యాదులు చేసుకొనే స్థాయికి చేరుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మందమమర్రి ప్రస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశలంలో నాయక్పోడ్ రాష్ట్ర నాయకులు నిర్వహించిన సమావేశంలో పలు విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాదికారి కొమ్ముల బాబు, జిల్లా అధ్యక్ష్యుడు పెద్ది రాజన్న మాట్లాడుతూ గోండు తెలగలలోని కోవా మొకాశి వంశస్థులు ఆదివాసి నాయకపోడ్ తెగమీద గాంధారి ఖిల్లా ఆలయం సాంప్రదాయం మీద కుట్రలు చేస్తున్నారని ఈ విషయమై పోలీసు ఉన్నతాదికారులకు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లుగా తెలిపారు. గాంధారి ఖిల్లా ఆలయాన్ని ఆక్రమించాలన్న కుట్రతో చాప కింద నీరులా పుష్యమాస జాతర అని ప్రతీ సంవత్సరం జనవరి మాసంలో మొకాశి వంశస్థుల సంక్షేమ సమితి పేరున నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పోలీసు అదికారుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకొని ఆ సంవత్సరం పూజలు చేసుకున్నారని అదే అదనుగా బావించి ప్రతీ సంవత్సరం జనవరిలో జాతర పేరుతో ఆలయాన్ని హస్తగతం చేసుకోవడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన పండుగలు నిర్వాహణకు నిదులు సమకకూర్చగా వాటిని సైతం నిలిపి వేయాలని ఆ జి ఒ ను రద్దు చేయాలని ఐటి డిఎ పిఒకు పిర్యాదులు చేయడం ఆలయ నిర్వాహణ జరగకుండా జాతరలు చేయకుండా నిలపడానికి కుట్రలు పన్నుతున్నా రని వీరిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా పూజలు, జాతరలు జరుగుతున్న విదానాన్ని గమనించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా అదికారులు పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు పత్రికా ముఖంగా కోరారు. ఈ విషయమై ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ ఉట్నూర్, పోలీస్ కమీషనర్ రామగుండం, డిసిపి మంచిర్యాల, ఎసిపి బెల్లం పల్లి, మందమర్రి సిఐ రామకృష్ణాపూర్ ఎస్ ఐ లకు వినతి పత్రాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొమ్ముల బాపు, కోశాదికారి తత్ర భీమ్రావు, జిల్లా ఉపాధ్యక్ష్యుడు యెదుల రాయమల్లు, డివిజన్ అధ్యక్ష్యుడు లవడం రాజ్కుమార్, మండల అధ్యక్ష్యులు బైర్నేని రాజేందర్, దైనేని రాజ్ కుమార్, బద్ది శ్రీను, మరియు ఆదివాసి నాయకపోడ్ యువజన నాయకులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా గణతంత్ర దినోత్సవాలు నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : గణతంత్ర దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారము కోవిడ్ నిబంధనలు పాటిస్తూ తక్కువ మందితో నిర్వహించాలని తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణతంత్రదినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్. పి. నారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ లతో కలసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్భహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26న ఉదయం 9.00 గంటలకు స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పతాకవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. అంతకు ముందు వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించుకొవాలాని సూచించారు. ఈ సందర్బంగా ప్లాస్టిక్ ఫ్లాగులు వినియోగించకుండా, దుకాణాలలో విక్రయించకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. కరోనా దృష్ట్యా వయో వృద్దులు, పాఠశాల పిల్లలను వేడుకలో అనుమతించడం లేదని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారందరు మాస్కులు ధరించి దూరం పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, డి ఎఫ్ ఓ వేణుమాధవ్, ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ హరిత, మున్సిపల్ కమీషనర్ భోగేశ్వరులు, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**యాసంగి పంటల మార్కెటింగ్ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలి**

యాసంగి పంటల మార్కెటింగ్ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. జిల్లాలోని 10 మార్కెట్ యార్డులలో యాసంగి పంటలు మార్కెటింగ్ కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో యాసంగి పంటల దిగుబడి అంచనా మార్కెటింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ 2021 యాసంగిలో జిల్లాలో దాదాపు 150312 మెట్రిక్ టన్నుల వరి పంట దిగుబడి కానున్నదని, అందుకు తగ్గట్టు మార్కెటింగ్, మార్కెట్ యార్డ్ లకు వచ్చే రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్ ల వద్ద రైతులకు వెయిట్ బ్రిడ్జి, త్రాగు నీరు,విద్యుత్, మరుగుదొడ్లు, జనరేటర్, రైతులకు విశ్రాంతి గదులు, బయోమెట్రిక్, పెద్ద సైజు టి వి లను ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ యాసంగి పంట మార్కెటింగ్ కొరకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, వ్యవసాయ శాఖ ఏ డి రమాదేవి, మార్కెటింగ్ అధికారి సబితా, డిఎస్ఒ రాజేశ్వర్, డిఎం సివిల్ సప్లై అధికారిణి విమల, హార్టికల్చర్, మార్క్ ఫెడ్ అధికారులు, మార్కెట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

మధిర,జనవరి 23, ప్రజాపాలన : టి.డి.పి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా.లోకేష్ బాబు జన్మదిన వేడుక మధిర లో ఘనంగా జరిగింది...టి.డి.పి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చేకూరి..శేఖర్ బాబు కేక్ కట్ చెయ్యటం జరిగింది.పార్టీ నాయకులు,,కార్యకర్తలు లోకేష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో టి.డి.పి నాయకులు గడ్డం..శ్రీనివాస రావు, వేల్పుల.కొండ,పగిడిపల్లి.కాశీరావు గడ్డం.రమేష్. మేడా.వెంకటేశ్వరరావు మన్నేపల్లి.రత్నకుమారి..వినుకొండ.కృష్ణ మూర్తి,చావా.అప్పారావు,వనమా.వెంకట్ యలమంచలి.సుబ్బారావు. గడ్డం.రవి గద్దల.బాబూరావు,పాశం.చిన్న తదితరు లు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలోని ప్రసూతి వార్డ్ అటెండర్ల కోసం 7.5 లక్షల రూపాయలతో ప్రత్యేక బెడ్స్ ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా పాలన : సింగరేణి మెయిన్ హాస్పిటల్ ప్రతి వార్డు లో ఉన్న పేషెంట్ల కు సహాయకులుగా అటెండర్లు వార్డులో పడుకునేందుకు 7.5 లక్షల రూపాయలతో



50 ప్రత్యేక బెడ్స్(పడకలను) కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసింది. మార్కెట్లో ఒక్క బెడ్ ఖరీదు సుమారు 20 వేల రూపాయల విలువ చేసే ఈ టేకు మంచాలను. సింగరేణి పాత భవనాల నుండి మరియు కంపెనీ క్వార్టర్ల నుంచి తీసి పక్కకు పడవేసిన పాత టేకు కలపతో కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ కార్పెంటర్స్ తయారు చేశారు. వ్యర్థం నుండి అర్థం అనే నానుడి స్ఫూర్తితో ప్రసూతి వార్డులోని పేషెంట్ల సహాయకులకు ఉపయోగపడే ఈ టేకు మంచాలు తయారు చేసి కంపెనీకి సుమారు ఎనిమిది లక్షలు ఆదా చేసేందుకు కృషి చేసిన సివిల్ రమేష్ బాబు, సివిల్ రాజశేఖర్, మరియు సివిల్ డిపార్ట్మెంట్ ఇంజినీర్స్, సూపర్వైజర్లు, సిబ్బందిని డైరెక్టర్ 'పా' అండ్ ఆపరేషన్స్ శ్రీ %వా% చంద్రశేఖర్ గారు అభినందించారు.

## వసతి గృహాలలో కోవిడ్ నిబంధనలు పాటించాలి:ఏఎస్ డబ్ల్యుఒ కె.ఉమాపతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : వసతి గృహాలలో కోవిడ్ నిబంధనలు పాటించాలని వికారాబాద్ డివిజనల్ ఏఎస్ డబ్ల్యుఒ (అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) కె.ఉమాపతి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో వసతి గృహాల వార్డెన్లకు, సిబ్బందికి కోవిడ్ నిబంధనల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి ఒకటి నుండి ప్రారంభించే వసతిగృహాలలో కోవిడ్ నిబంధనల ప్రకారం శానిటేషన్ వసతులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరు అడుగుల దూరంలో బెడ్స్ చేయాలని తెలిపారు. భోజన సమయంలో సిబ్బంది కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ప్రతి వసతి గృహంలో ఐసోలేషన్ గదిని ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం అనుమానం కలిగినా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆదేశించారు. తల్లిదండ్రుల చరవాణి సంఖ్య ను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క వ్యక్తిగత పరిశుభ్రత ను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో 13 మంది వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యానిలయాలపై అధికార పార్టీ జెండా రంగులపై తాసిల్దార్ కు ఫిర్యాదు



పాలేరు నేలకొండపల్లి జనవరి 23 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనముగా నిర్మించిన ప్రభుత్వ కాలేజీ.ఈ కాలేజీనకు కాంట్రాక్టర్ అతి ఉత్సాహమో, రాష్ట్ర అధికార పార్టీ నేతల ఆదేశాలో, అధికారుల నిర్లక్షమో రాష్ట్ర అధికారపార్టీ జెండా రంగుతో ముస్తాబు చేస్తున్నారు.ప్రజల సొమ్ముతో ప్రభుత్వాలు నిర్మిస్తున్న భవనాలపై అధికార పార్టీ రంగులు వేయటం విద్యార్ధులను విద్యాభ్యాసం. వదిలి పార్టీ లకు అకార్చుతులౌతరని విద్యార్థుల విద్య పై దృష్టి పెట్టే సమయంలో పార్టీ ల వైపు దృష్టి మల్లె విధంగా ఉన్నవి ఆ రంగులను వెంటనే తొలగించాలని, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దారుని. కలిసి వినతిపత్రం అందించారు. విధ్యాబుద్దులు నేర్పించే కళాశాలలపై ఈ లాంటి రంగులను వేయటం. ఆక్షేపనీయమని,వెంటనే ఈ రంగులను తొలగించి వేయావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో లో నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరినాగరాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఆరెకట్ల గుర వయ్య, కొరట్లగూడెం ఎంపిటిసి రేగూరి వాసవి, మంగాపురం మాజీ ఎంపీటిసి భూక్యా శ్రీరాములు, కాంగ్రెస్ మండల నాయకులు దోసపాటి శేఖర్,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు దేవరశేట్టి రాము,యూత్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన దళిత గిరిజనులకు న్యాయం చేయాలి

**కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కెవిపిఎస్ ప్రజా సంఘాలు**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 23 ( ప్రజాపాలన ) : కొత్త కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి తీసుకున్న దళిత గిరిజన భూములను తిరిగి ఇవ్వాలని జిల్లా సేవాలాల్ సేన సంఘం అధ్యక్షుడు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేవిపిఎస్, సేవాలాల్ సేన సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ పౌసుమి బసుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన కలెక్టర్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసే సమయంలో ఆనాటి కలెక్టర్ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వమే ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇంత వరకు ఇంటి స్థలం కూడా చూపలేదని ఆవెదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన దళిత గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మాకు సరైన న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జటావత్ రవి నాయక్, శ్రీనివాస్, వెంకట్, రాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ దళిత సంఘం నాయకులు నరసింహులు రాజు పరశురామ్ రాజు నాయక్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| తల్లనారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |




## ముఖ్యమంత్రి హామీలు వెంటనే అమలు పరచాలి:మడుపల్లి ఉపాధ్యాయులు

మధిర,జనవరి 23, ప్రజాపాలన : ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్యవేదిక పిలుపు లో భాగంగా కోరుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపటం జరుగుతాఉంది. స్థానిక మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మే16,2018 న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు, సత్వర పిఆర్సి సాధన, రద్దు కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహా రావు, ఉపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, భూసా. కోటేశ్వరరావు, బి రాణి, బొందుల చైతన్య, పాఠశాల సిబ్బంది సూర్య ప్రకాష్ రావు, లూర్ధు తదితరులు పాల్గొన్నారు.

## చలాన్లు చెల్లించనిచో బండి సీజ్



మధిర,జనవరి 23, ప్రజాపాలన : మధిర పట్టణంలో వాహనాల తనిఖీ చేస్తున్న సందర్భంలో మధిర పట్టణానికి చెందిన వంకాయలపాటి రాజా అనే వ్యక్తి యొక్క హీరోహోండా ప్యాషన్(%ూ్రా-28-దీఖీ%-2045) బైకును తనిఖీ చేయగా, దానిపైన 73 పెండింగ్ చలాన్లు, అందుకు గానూ మొత్తం 20,270/- ఫైన్ అమౌంట్ పెండింగ్ ఉండటంతో, ఆ బైకును సీజ్ చేయటం జరిగినది. వంకాయలపాటి రాజా యొక్క బంధువు హైదరాబాద్ లో ఆ బండిని వాడినట్లు తెలిసినది. చలాన్లు ఎక్కువగా పెండింగ్ లో ఉంటే అట్టి చలాన్లను త్వరగా క్లియర్ చేసుకోగలరు. లేనిచో ఆ వాహనాలను సీజ్ చేయటం జరుగుతుంది.

## ధర్మారావు భార్య మృతికి లింగాల కమల్ రాజు సంతాపం



మధిర,జనవరి 23, ప్రజాపాలన : చలవాది ధర్మారావు గారి భార్య గారు ఇటీవల మరణించడంతో వారి దశదిన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావురి శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు దేవిశెట్టి రంగరావు %ఙతీం% నాయకులు కపిలవాయి జగన్మోహన్ రావు, తదిదరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



మధిర,జనవరి 23, ప్రజాపాలన : మధిరవర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆలయ అన్నదాన కమిటీ నిర్వాహకులు స్వామి సతీష్ కపిలవాయి జగన్మోహనరావు ప్రారంభించారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మధిర,జనవరి 23, ప్రజాపాలన : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో,శ్రీ కేతేపల్లి కృష్ణ కుమార్, శ్రీలక్ష్మి (కే కే ఎంటర్ప్రైజెస్) దంపతుల కుమారుడు చి"కేతేపల్లి షణ్ముఖ్ పుట్టినరోజు వేడుక సందర్భంగా ఈరోజు పేదలకు నిత్యావసర సరుకులు అందజేసినారు.ఈ సందర్భంగా మనవడు చిరంజీవి షణ్ముఖ్, చిన్న నాయనమ్మ అర్ధం సరోజ -కెనడా, పుట్టినరోజుల సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు మరియు సభ్యులు, షణ్ముఖ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దీవించినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గ్రామపంచాయతి మాజీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ డోకుపర్తి సత్యంబాబు గారు, ప్రధాన కార్యదర్శి మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, కోశాధికారి యర్రా లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగా వెంకట నరసింహారెడ్డి, ముఖ్య అతిథులు బసవరాజు వాసుదేవరావు గారు మరియు ముళ్ళపాటి వెంకటేశ్వరరావు కేశ సంతోషి,పాల్గొన్నారు.



## ఆధునిక చికిత్సలతో టీబీ దూరం

క్షయవ్యాధి ట్యూబర్క్యులోసిస్ బ్యాక్టీరియాతో వ్యాపిస్తోంది. ప్రపంచ జనాభాలో మూడోవంతుమందికి ట్యూబర్క్యులోసిస్ (టీబీ) వ్యాధి సోకుతుంది. ప్రతి ఏటా 9 మిలియన్ల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఇటీవల టీబీ వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సత్వర చికిత్స చేయకుంటే ప్రాణాంతకం కూడా కానున్న ఈ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చికిత్స, ముందుజాగ్రత్తల గురించి వివరిస్తున్నారు సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ యం. గంగాధర్‌రెడ్డి.

ప్రపంచంలో క్షయ వ్యాధి (టీబీ) సెకనుకు ఒకరికి సోకుతుంది. ప్రతి నిమిషానికి ఒకరు ఈ వ్యాధి వల్ల మృత్యువాత పడుతున్నారు. ప్రపంచంలోనే టీబీ వ్యాధిగ్రస్థుల సంఖ్యలో మన దేశం ప్రథమం. సాధారణంగా ఈ ట్యూబర్క్లోసెస్ బ్యాక్టీరియా ఊపిరితిత్తులకు సోకుతుంది. కొన్ని సార్లు శరీరంలోని కిడ్నీలు, ఎముకలు, మెదడుకు కూడా ఈ బ్యాక్టీరియా సోకవచ్చు. సరైన సమయంలో సరైన చికిత్స చేయించుకోకుంటే ప్రాణాంతకం కూడా కావచ్చు. దగ్గటం ద్వారా వాతావరణంలోకి టీబీ వ్యాధిగ్రస్థుల నుంచి ఈ బ్యాక్టీరియా గాలిలోకి వచ్చి ఆ గాలిని ఇతరులు పీల్చినపుడు టీబీ వచ్చే అవకాశముంది. రోగ నిరోధకశక్తి తక్కువ ఉన్న వారికి, మధుమేహం, హెచ్ఐవి వ్యాధులు ఉన్న వారికి టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. దీంతోపాటు ధూమపానం, మద్యపానం అలవాటున్న వారికి, పోషకాహారం లేక బలహీనంగా ఉండేవారికి, చిన్న పిల్లలు, వృద్ధులకు ఈ వ్యాధి వచ్చే అవకాశముంది.

లక్షణాలు : మూడు వారాలకంటే దగ్గు ఎక్కువగా ఉన్నా, జ్వరం, ఆకలి మందగించటం, బరువు తగ్గటం, దగ్గినపుడు రక్తం పడటం, రాత్రివేళ చెమట పట్టడం టీబీ వ్యాధి లక్షణాలు.

నిర్ధారణ పరీక్షలు : క్షయవ్యాధిని నిర్ధారించుకునేందుకు సాధారణంగా ఛాతీ ఎక్స్‌రేలు తీస్తుంటారు. దీంతోపాటు కళ్లె పరీక్ష, స్కిన్ టెస్ట్, టీబీ ఫెరాన్ గోల్డ్ పేరిట చేసే కొన్ని రకాల రక్త పరీక్షల ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చు.

చికిత్స

ఆధునిక వైద్య విధానాల ద్వారా సరైన సమయంలో సరైన చికిత్స పొందితే టీబీని పూర్తిగా నయం చేయవచ్చు. ఆరు రకాల టీబీ మందులను కీమోథెరపీ మందులు అంటారు. ఆరు నుంచి తొమ్మిది నెలలపాటు డాక్టర్ పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులు వాడాలి. సరైన మోతాదులో సరైన మందులు వాడకుంటే డ్రగ్ రెసిస్టెంట్ టీబీ వస్తుంది. అప్పుడు సెకండ్ లైన్ డ్రగ్స్ వాడాలి. అలాంటపుడు సైడ్ ఎఫెకులుంటాయి. వ్యాధిని గుర్తించిన మొదటి దశలో చిన్న పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులకు టీబీ రోగి దూరంగా ఉంటే మంచిది. టీబీ ఉన్న వ్యక్తి దగ్గినపుడు ఈ వ్యాధి ఇతరులకు సోకుతుంది. అందువల్ల దగ్గినపుడు నోటికి గుడ్డ అడ్డం పెట్టుకోవాలి. రెండునెలలపాటు మందులు వాడితే టీబీ పేషంట్ నుంచి వ్యాధిని వ్యాప్తి చేసే బ్యాక్టీరియాను కొంత తగ్గించవచ్చు.

బీసీజీ వ్యాక్సిన్

చిన్న పిల్లలు పుట్టినపుడు వెంటనే వారికి టీబీని నివారించే బీసీజీ వ్యాక్సిన్ వేయిస్తున్నారు. అయినా ఈ వ్యాక్సిన్ వల్ల పూర్తిగా టీబీ రాదనే గ్యారంటీ లేదు. ఈ వ్యాక్సిన్ వందశాతం రక్షణ ఇవ్వటం లేదు.

జాగ్రత్తలు

కొన్ని రకాల ముందు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా టీబీని దరిచేరకుండా చూసుకోవచ్చు.

పోషకాలతో కూడిన బ్యాలెన్స్ డైట్‌ను తీసుకోవటం ద్వారా బలహీనంగా లేకుండా చూసుకోవాలి.

ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేలా హెల్తీ జీవనశైలిని అలవర్చుకోవాలి.

మద్యానికి దూరంగా ఉండాలి.

ధూమపానం అలవాటును మానుకోవాలి.

మధుమేహం వ్యాధి ఉన్న వారు ఆ వ్యాధిని పూర్తిగా అదుపులో ఉంచుకోవాలి.

రోగ నిరోధక శక్తి తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

అపోహలు వద్దు

క్షయవ్యాధి విషయంలో రోగులకు పలు అపోహలున్నాయి. అపోహలను వీడి వైద్యుల సలహాతో సత్వర చికిత్స చేయించుకోవాలి.

ఒకసారి టీబీ వస్తే నివారణ లేదు అనే దాంట్లో వాస్తవం లేదు. ఆధునిక వైద్యం వల్ల నూటికి నూరు శాతం వ్యాధిని నివారించవచ్చు.

దగ్గినపుడు రక్తం పడితే టీబీ అని అపోహ పడాల్సిన అవసరం లేదు.

టీబీ ఒక్క ఊపిరితిత్తులకే కాదు శరీరంలోని ఏ అవయవానికైనా సోకే అవకాశముందని గుర్తించాలి.



## కేటీఆర్‌తో పొంగులేటి మర్యాదపూర్వక భేటి

టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)ను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రైతు బందు నాయకులు జూపల్లి రమేష్‌తో కలిసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రగతి భవన్ లో కేటీఆర్‌ను కలిశారు.

జిల్లాలో రేపు పర్యటన..

జిల్లాలో సోమవారం ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శంవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లూరు, కూసుమంచి మండలాల్లో శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. క్లూరు, కూసుమంచి మండలాల్లో మ కారణాతో మృతి చెందిన మ కంటుంబాను, అనారోగ్యానికి గురైన పలువురు అభిమానులను పొంగులేటి పరామర్శిస్తానని తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆ ప్రకటనలో క్యాంపు కార్యాల ఇంఛార్జి దయాకర్ రెడ్డి కోరారు.

## పిలిచి అవమానించారు.. మాట్లాడను : మమత

(మొదటి పేజీ తరువాయి)

అలాగే 'జై శ్రీరామ్' అంటూ నినదించారు. దీంతో మమత అసహనానికి గురయ్యారు. "ఇదేమీ రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదు.. ప్రభుత్వ కార్యక్రమం. ఇలాంటి చోట హుందాగా వ్యవహరించాలి. నేతాజీకి సంబంధించి కోల్‌కతాలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని మోదీకి, సాంస్కృతిక శాఖ మంత్రికి కృతజ్ఞతలు. నాకు అవమానం జరిగింది. ఇంతకంటే నేనేమీ మాట్లాడను. జై హింద్.. జై బంగ్లా" అంటూ తన ప్రసంగాన్ని ముగించి వెనుదిరిగారు.

## ఆల్ ఈజ్ వెల్ అలొవెరా



మనిషికి, కలబందకి బంధం అమోఘం. ఏదేశ మేగినా ఎందు కాలెడినా ఈ అలొవెరా ఘనత అదరహో. ఆరోగ్యప్రదాయిని అయిన అలవీరా ఓ చక్కని హోమ్‌రెమెడీ. చీకటిఖండం నుంచి వచ్చిన ఈ కలబంద ఓ వెలుగు వెలుగుతోంది. ఆల్ ఈజ్ వెల్.. అలొవెరా గురించి తెల్సుకుందాం.

అలొవెరా ఇంటి ఆవరణలో పెంచుకోవటం చాలా మంచిది అంటున్నారు నిపుణులు. అలొవెరా ఉపయోగాలు అనేకం. ఎన్నో శారీరక వ్యాధుల్ని నివారించే అలొవెరా మొక్క ఉపయోగాలివే.

అలొవెరా ఉత్తమమైన యాంటీబాక్టీరియల్, మంచి యాంటీ సెప్టిక్ కూడా. శరీరానికి పడిన గాట్లు, గాయాలు, మోకాళ్ల పగుళ్లను నయం చేస్తుంది.

కలబంద బెరడునుంచి వచ్చే జెల్‌ని అధిక బాధ కలిగించే భాగంలో మర్దన చేస్తే నొప్పులు మటాష్ అంటున్నారు శాస్త్రవేత్తలు.

అలొవెరా జెల్ వాడటం వల్ల మొటిమలు రాకుండా నిరోధించే అవకాశముంది. ముఖ్యంగా వాపు, మంటలు, నొప్పుల నివారణగా ఉపయోగపడుతుంది.

ఈ సహజకరమైన మొక్క బయటి వాతావరణం వల్ల చర్మంలో వచ్చే పగుళ్లను తగ్గించేస్తుంది. చర్మానికి మృదుత్వం, నిగారింపుతో పాటు సౌందర్యాన్ని ఇస్తుంది. అందుకే సౌందర్య ఉత్పత్తుల్లో అలొవెరాదే అగ్రస్థానం.

అలొవెరా చల్లదనాన్ని ఇవ్వటమే కాకుండా చర్మంపై మృతకణజాలాన్ని తొలగించి కణాభివృద్ధి చెందడానికి ఉపయోగపడే ఔషధం.

అలొవెరా జెల్ చర్మంపై రాస్తే సూర్యుని తాపాన్ని, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

సోరియాసిస్, అలర్జీలు లాంటి చర్మసంబంధ వ్యాధుల్ని తరిమిగొట్టే ప్రకృతి మొక్క ఇదే. అంతేనా చర్మాన్ని పొడిబారకుండా చేస్తుంది.

విందు కోసం చేసే వంటల్లో అలొవెరా కాస్త వేస్తే ఒంట్లోని వేడిని అమాంతం తగ్గిస్తాయి. ఇందులోని ఎంజైమ్ ల వల్ల ఆహారం బాగా జీర్ణం అవుతుంది.

అలొవెరా కేవలం బాక్టీరియా నాశినే కాదు ఫంగస్, వైర్‌సని అంతమొందిస్తుంది.

## ఆరోగ్యమైన గోళ్లకు...

గోళ్లు లేత గులాబీ రంగులో ఉండి ఎటువంటి మచ్చలు, గీతలు లేకుండా ఉంటే మనం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్టు. అటువంటి గోళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.

ప్రతి నాలుగురోజులకి ఒకసారి గోళ్లను కట్‌చేసుకోవడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలి. షేప్ చేసుకునేటప్పుడు అవి త్వరగా ఇరిగిపోకుండా జాగ్రత్తపడాలి.

కొద్దిగా నిమ్మరసం వేసిన గోరువెచ్చని నీటిలో వేళ్లను వారానికి ఒకసారి నానబెడుతుండాలి. గోళ్లు బలహీనంగా అనిపిస్తే మంచి బ్రాండ్ నెయిల్ హార్డనర్‌ని ప్రతి రోజూ వాడాలి.

మానిక్యూర్ చేసేటప్పుడు గోళ్ల అంచులపై ఉండే చర్మపు పొరలను కత్తిరించకూడదు. వాటిని తీసేస్తే గోళ్లకు ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది.

గోళ్ల రంగును ప్రతిరోజూ వేసుకోకూడదు. ఇలా వేసుకోవడం వల్ల కొన్నిరోజులకి గోళ్లు పసుపు రంగులోకి మారే అవకాశం



## ఆస్తమాను నివారించవచ్చు



మనిషి జీవించాలంటే శ్వాస ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. నీరు, ఆహారం లేకపోయినా కొన్ని రోజుల వరకు జీవించవచ్చు కానీ, కొన్ని క్షణాలు శ్వాస అందకపోతే శరీరం నిర్జీవమైపోతుంది. అలా మన శ్వాసకు అడ్డుపడే అతి ప్రమాదకరమైన వ్యాధి ఆస్తమా. అయితే, ఆస్తమా బారినపడి అష్టకష్టాలూ పడుతున్న ఎంతోమందికి ఇప్పుడు హోమియో వైద్యం చక్కని ఫలితాలను అందిస్తోందని అంటున్నారు ప్రముఖ వైద్యులు మురళీ అంకిరెడ్డి.

ఆస్తమా లేదా ఉబ్బసంతో బాధపడే వారు వాతావరణంలో మార్పులకు, ఆహారంలో మార్పులకు, కాలుష్యం, పొగతాగటం వలన ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాదు, ఒంటరిగా ఎక్కడికి వెళ్లాలన్నా అభద్రత భావానికి లోనవుతారు. 2005 లెక్కల ప్రకారం మన దేశంలో 115 మిలియన్ల మంది ఆస్తమా రోగులు అంటే ప్రపంచంలో మూడవ వంతు జనాభా భారత్‌లోనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమా వల్ల సుమారు 300 మిలియన్ల జనాభా బాధపడుతున్నారు. ఆస్తమా వల్ల మరణించేవారి సంఖ్య పేద దేశాలల్లోనే ఎక్కువ. ఆస్తమా వల్ల ఆస్పత్రి చేరే వాళ్లలో పిల్లలు ఎక్కువగా ఉండటం మరింత బాధాకర విషయం.

ఆస్తమా అనగానే స్వేచ్ఛ లేని శ్వాస అనేది గుర్తుకు వస్తుంది. ఊపిరితిత్తులు దీర్ఘకాలిక శ్వాసకోశ ఇబ్బందికి గురవడాన్నే ఆస్తమా అంటారు. ఆస్తమా వ్యాధిగ్రస్తులలో అలర్జీ రియాక్షన్ ద్వారా శ్వాసకోశాలు, ఊపిరితిత్తులలో గాలి మార్గం అడ్డుకొని శ్వాస పీల్చుకొనడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. దీని వల్ల పిల్లి కూతలు, దగ్గు, ఆయాసం, ఛాతిలో నొప్పి రావడం జరుగుతుంది. ఈ పరిణామాలకు ప్రధాన కారణం... శ్వాసకోశ మార్గంలో వాపు, ఎరుపుదనం, కుంచించుకుపోవడం, బ్రాంకియల్ కండరాల స్పాసమ్ వలన శ్వాసమార్గ ప్రక్రియలో ఇబ్బందులు ఏర్పడతాయి.

ఆస్తమాకు ముఖ్య కారణాలు:

చల్లని వాతావరణం(చల్లగాలి)

దుమ్ము, ధూళి

అలర్జీ కలిగించే గడ్డిచెట్లు, ఫంగస్, కాలుష్యం

కెమికల్ ఫ్యూమ్స్(ఘాటు వాసనలు)

ఎక్కువ శారీరక శ్రమ

వైరల్ ఇన్ఫెక్షన్

పెంపుడు జంతువుల విసర్జక పదార్థాలు(పిల్లి, గుర్రం, కుక్క)

పిల్లల్లో శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్

రోగ నిర్ధారణ

వంశానుగత చరిత్ర, అలర్జీలు, ఎగ్జిమా, చర్మవ్యాధులు, చిన్నతనంలో శ్వాసకోశ జబ్బుల సమాచారం తెలుసుకోవడం, ముక్కు, గొంతు, ఛాతి వంటి శారీరక పరీక్షలు, ఎక్స్‌రే, కఫం పరీక్ష, పి-ఎఫ్‌టీ, అలర్జీ చర్మ పరీక్షలు, అంటే అలర్జెన్స్‌ను ఇంజెక్షన్ ద్వారా ఇచ్చి రియాక్షన్ చూడటం, స్పైరామెట్రీ...శ్వాస మీటర్ ద్వారా పరీక్షించడం, ఇంకా.. గుండె, ఊపిరితిత్తులు, రక్త పరీక్షలు, కిడ్నీ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు ఏవైనా ఉంటే వాటి నిర్ధారణ.

ఆస్తమాతో జీవించడమెలా?

ఆస్తమా ఉన్నా రోజువారీ పనులు చేసుకోవడానికి ప్రోత్సహించాలి.

రాత్రి, పొద్దున వచ్చే శ్వాస ఇబ్బందిలో అప్రమత్తంగా ఉండటం.

ఎక్కువ శారీరక శ్రమలేని ఉపాధి చూసుకోవడం.

దుమ్ము,ధూళి, పొగ, చల్లటి వాతావరణానికి దూరంగా ఉండటం.

ఇంటి పరిసరాలు, ప్లాస్టిక్ బ్యాగులు, కార్పెట్స్, బెడ్స్, బెడ్‌షీట్స్, బ్లాంకెట్స్‌లో డస్ట్‌మైట్స్(చిన్న పరాన్న జీవులు) ఉంటాయి. కాబట్టి వాటిని 10 రోజులకొకసారి ఎండలో వేయటం, నీళ్లలో శుభ్రం చేయడం చేయాలి.

పెంపుడు జంతువులకు దూరంగా ఉండటం.

ఎక్కువ తేమ శాతం ఉంటే డస్ట్‌మైట్స్ పెరుగుదల ఉంటుంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవటం.

రోగ నివారణ

బ్రాంకోడైలేటర్స్, కార్టికోస్టిరాయిడ్స్, యాంటి బయాటిక్స్, స్ప్రే, మందులు...వీటి వల్ల వెంటనే ఉపశమనం కలుగుతుంది. కానీ వ్యాధి మళ్లీ తిరగబడుతుంది. దీర్ఘకాలికంగా మందులు వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్, పిల్లల పెరుగుదల లోపాలు, మానసిక ఆందోళన, జ్ఞాపకశక్తి తగ్గడం, బరువు పెరగటం వంటి సమస్యలు వస్తాయి. ఆస్తమాను మెడిటేషన్, యోగాతో చాలావరకు దూరంగా పెట్టవచ్చు. టొబాకో, పొగతాగడం, కాలుష్య పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. స్వచ్ఛమైన గాలి, నీరు ఉన్న ప్రదేశాల్లో నివసిస్తే మరీ మంచిది. నివసించే ప్రదేశం కూడా కొన్ని తీవ్రమైన కేసులలో ఆస్తమాకు కారణంగా ఉంటుంది. అలాంటి పరిస్థితి ఉంటే వేరే చోటుకు మారడం తప్పనిసరి.

హోమియో వైద్యం

హోమియో వైద్యం ద్వారా ఆస్తమాకు చక్కటి చికిత్సను అందించవచ్చు. ముఖ్యంగా పిల్లల్లో కలిగే అలర్జీలు, శ్వాసకోశ ఇబ్బందులు, శారీరక, మానసిక విశ్లేషణ ద్వారా వారి కాన్‌స్టిట్యూషనల్ మెడిసిన్‌ను గుర్తించి తగిన చికిత్స జరిపితే వ్యాధిని సమూలంగా తగ్గించవచ్చు.

వాడదగిన మందులు

యాంటీ మెటార్ట్, యాంటీ యెనిమ్ ఆర్స్, ఆర్సనిక్ ఆల్బ్, సైకస్, స్పాంజియో, లొబిలియా, నేట్రంసల్ఫ్, ఆరేలియా, కార్బోవెజ్.

## అరికాళ్లలో ఆరోగ్యం



బ్యాడ్ మూడ్ నుంచి బయట పడే మార్గం లేదా? యాంగ్జయిటీ నుంచి ఎలా విముక్తి లభిస్తుంది? రిలాక్సేషన్ ఎక్కడ దొరుకుతుంది? ఇవన్నీ సమకూరి.. మీ శరీరానికి హఠాత్తుగా బూస్టప్ అవసరం అనుకుంటున్నారా? అయితే మీరు తక్షణమే.. ఫుట్ మసాజ్ చేయించుకోండి..అరికాళ్లను ముందుగా చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. నాలుగైదు చుక్కల నూనెతో మెల్లగా మర్దన చేయాలి. ఒకేసారి ఎక్కువ ప్రెజర్ చేయకూడదు. రెండు మూడు వేళ్లతో కండరాల మీద ఒత్తిడి చేస్తూ మసాజ్ మొదలెడితే మంచిది. వీలైనంత వరకు బొటన వేలితో ఒత్తిడిని పెంచాలి.ఈ మసాజ్ వల్ల శరీరంలో అనుకోని మార్పులు జరిగి.. సత్వరమే రిలాక్సేషన్ లభిస్తుంది. కొత్త శక్తి వచ్చి చేరుతుంది. ఎందుకంటే.. కండరాల్లో అక్కడక్కడ ఏర్పడిన బ్లాకేజీలు తొలగి.. రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. ఎనర్జీ ఫ్లో అవుతుంది.శృంగార జీవితానికి ఫుట్ మాసాజ్‌కు లింకుంది. కొత్తగా పెళ్లయిన దంపతులు పడగ్గదిలోకి వెళుతూనే ఈ రకమైన మసాజ్‌లతో వాతావరణాన్ని హుషారెత్తించవచ్చు. ఒకరికొకరు అరికాళ్లకు మసాజ్‌లు చేసుకోవడం ద్వారా దాంపత్య జీవితం మరింత సుఖమయంగా సాగుతుంది. శృంగార జీవితానికి హద్దులు చెదిరిపోతాయి. సెక్స్ లైఫ్‌లో సంతృప్తి లభిస్తుంది.ఉదయం నుంచి సాయంత్రం వరకు బిగుతుగా ఉండే సాక్సులు, షూస్ వేసుకోవడం వల్ల అరికాళ్లకు గాలి తగలదు. ఒట్టి కాళ్లతో నేల మీద నడిచేందుకు వీలుండదు. తద్వార రక్తప్రసరణ సరిగా సాగదు. కాబట్టి షూష్ ఎక్కువగా వేసుకునే వాళ్లు.. వారానికి మూడుసార్లు అయినా కాళ్లను మసాజ్ చేయించుకుంటే బెటర్. శరీరంలో రక్తప్రసరణ సాఫీగా సాగితే ఎన్నో దీర్ఘకాలిక జబ్బులు దరి చేరవు.మహిళలు గర్భం దాల్చినప్పుడు కాళ్ల వాపులు సహజం. ఎక్కువ దూరం నడవకపోవడం వల్ల కాళ్ల నొప్పులు మొదలవుతాయి. వాపులు ఎక్కువయ్యే కొద్దీ ఇతరత్రా సమస్యలు వస్తాయి. ఇటువంటి వాళ్లు.. రోజూ పడుకునేప్పుడు పదిహేను నిమిషాల పాటు అరికాళ్లకు మసాజ్‌లు చేయించుకుంటే ఉత్తమం.డిప్రెషన్, యాంగ్జయిటీ, స్ట్రెస్.. ఇవన్నీ మెల్లగా మనిషి ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే జబ్బులు. వీటిని తగ్గించుకోవటానికి రిలాక్సేషన్ టెక్నిక్‌లు అనుసరించాలి. ఈ టెక్నిక్స్‌లో అద్భుత ఫలితాలనిస్తుంది ఫుట్ మసాజ్. దీనివల్ల మానసిక ఆందోళన తగ్గుతుంది. ప్రశాంతత లభిస్తుంది.మెనోపాజ్, పిఎంఎస్ సమస్యలు అనేకం. ఉన్నట్లుండి మూడ్ మారిపోవడం, చికాకు, కోపం, తలనొప్పి, ఆందోళన, కుంగుబాటు, నిద్రలేమి.. ఇవన్నీ పట్టుకుంటాయి. ఈ సమస్యలతో బాధపడేవాళ్లు.. ఫుట్ మసాజ్‌ను ఆశ్రయించొచ్చు. రోజూ చేసుకుంటే సమస్యలు కొంత వరకు తగ్గుతాయనడంలో సందేహం లేదు.ఆఫీసులో పని ఒత్తిడి, లక్ష్యాల వల్ల ఆందోళన, ఒత్తిడి కలుగుతుంటుంది. వేళకు తినకపోవడం, జంక్‌ఫుడ్‌ను ఆశ్రయించడం, జీర్ణశక్తి తగ్గడం వంటి అనేక రకాల సమస్యల వల్ల అధిక రక్తపోటు వస్తుంది. రోజుకు కనీసం పది నిమిషాల పాటు ఫుట్ మసాజ్ చేసుకుంటే.. అధిక రక్తపోటు ద్వారా వచ్చే సమస్యలను అధిగమించవచ్చు.

## ఆయుర్వేదంతో అర్శమొలలు, ఫిషర్‌ల అంతం

వేసవి అనగానే నిలువెల్లా చెమటలు కారడం ఒక్కటే కాదు. అలవికాని బాధకు గురిచేసే అర్శమొలలు (పైల్స్), ఫిషర్, ఫిస్టులా వంటి సమస్యలు తీవ్రరూపం దాలుస్తాయి. వీటి ద్వారా నొప్పి, మంటలే కాదు సమస్య మలద్వారం నుంచి రక్తం పడేదాకా వెళుతుంది. అయితే అయుర్వేద చికిత్సలతో అర్శమొలలు, ఫిషర్ సమస్యలను శాశ్వతంగా నివారించవచ్చునంటున్నారు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ బి కిషన్, డాక్టర్ ప్రభావతి.

వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడంతో విసర్జన క్రియలో పెద్ద అంతరాయం ఏర్పడుతుంది. ఈ క్రమంలో మలం గట్టిపడుతూ ఉంటుంది. ఈ గట్టి మలం విసర్జన సమయంలో మలద్వారంలో ఉండే సూక్ష్మ రక్తనాళాలు ఉబ్బిపోయేలా చేస్తుంది. ఇలా రక్తనాళాలు ఉబ్బిపోవడాన్నే అర్శమొలలు అంటారు.మలద్వారం చుట్టూ ఉండే రక్తనాళాలు ఉబ్బిపోయి మాంసం ముద్దలా బయటికి వచ్చేస్తుంది. అదే సమయంలో మలం గట్టిపోయి ఉంటే రక్తస్రావం అవుతుంది కూడా. అయినా చాలా మంది తాత్కాలిక ఉపశమనాలతోనే కాలం గడుపుతుంటారు. ఈ ధోరణి నిజానికి సమస్య నానాటికి తీవ్రమయ్యేలా చేస్తుంది.

నాలుగు దశలు

ప్రారంభంలో అర్శమొలలు మలద్వారం లోపలే ఉంటాయి. కొన్నాళ్ల తరువాత విసర్జన సమయంలో బయటికి వచ్చి ఆ తరువాత వెనక్కి వెళ్లిపోతాయి. ఈ సమయంలో రక్తం ధారలా పడుతూ ఉంటుంది. అయితే చాలా మంది ఈ స్థితిని చూసి ఏదో వేడి చేసి ఉంటుందిలే అనుకుంటారు. వాస్తవానికి వేడి చేయడం వల్ల ఎప్పుడూ రక్తస్రావం జరగదు. ఏమైనా అర్శమొలలు రోజురోజుకూ పెరుగుతూ వెళతాయి,. మొదట్లో వాటంతట అవే తిరిగి వెనక్కి వెళ్ళిపోయే అర్శమొలలు వేలితో నెట్టడం ద్వారా లోని వెళతాయి. అయితే ఆ తరువాయి దశలో అలా నెట్టినా లోనికి వెళ్లవు. మొలలు అలా బయటే ఉండిపోయినప్పుడే అవి ఇన్‌ఫెక్షన్లకు గురై నొప్పి రావడం మొదలవుతుంది. ఈ దశ కూడా దాటితే ఇక రక్తస్రావం మొదలవుతుంది. అర్శమొలల సమస్యలోని మూడు దశల్లో నొప్పే ఉండదు. ఆ తరువాతే నొప్పి మొదలవుతుంది.

ఇవీ కారణాలు


నిజానికి, ఎక్కువ మందిని బాధించే మలద్వార సమస్యల్లో అర్శమొలలు తీవ్రమైనవి. ఈ సమస్య రావదానికి గల మౌలిక కారణం మలబద్ధకం. ఆహారంలో పీచుపదార్థం లేకపోవడం, సరియైన నిద్ర లేకపోవడం, అవసరమైనంత నీరు తాగకపోవడం వంటి కారణాలు ఉంటాయి. వీటికి తోడు కొందరిలో మలబద్ధకం ఉండడడానికి వారి శరీర తత్వం కూడా కారణం కావచ్చు. మరికొందరిలో వయసు పైబడటం కూడా కారణం కావచ్చు. కారణం ఏదైనా ఒకసారి మలబద్ధకం మొదలయ్యిందీ అంటే పేగులు కదలికలు మందగిస్తాయి. ఫలితంగా ఆయా భాగాలకు ఆక్సిజన్ అవసరమైన మేరకు అందదు. క్రమంగా మన శ్వాసక్రియలో కూడా తేడా వస్తుంది. ప్రస్తుతం ఈ సమస్య గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు కూర్చునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. కొంతమంది ఈ బాధకు శాశ్వత పరిష్కారం అనుకుని సర్జరీ చేయించుకుంటారు. దాని వల్ల కలిగే ప్రయోజనం మాట అటుంచి మల , మూత్రాల మీద నియంత్రణ కోల్పోతారు.వాస్తవానికి ఈ సమస్య సర్జరీ అవసరమే లేదు. ఆయుర్వేద వైద్యంతో సమస్య పూర్తిగా నయమవుతుంది.

ఫిషర్ సమస్యతో...

వేసవిలో వచ్చే మరో సమస్య ఫిషర్. గట్టిపడిన మలం మల ద్వారం ద్వారా బయటికి వచ్చినప్పుడు ఆ భాగంలో ఒక చీలిక ఏర్పడుతుంది. క్రమంగా అది పుండుగా మారుతుంది. విసర్జన సమయంలో రోజూ మలంతో రాపిడి జరిగి ఆ పుండు విపరీతమైన మంట నొప్పి కలిగిస్తాయి. రక్తం చుక్కలుగా పడుతుంది.


ఆయుర్వేద విశిష్ఠత

ఆయుర్వేదంలో అర్శమొలల సమస్య నివారణకు ఎంతో శాస్త్రీయమైన విధానాలు ఉన్నాయి. సమస్య తొలిదశలో ఉన్నప్పుడు, దీపన పాచనలు,




వాతానులోమనం చేస్తాం. మొలలు బయటికి వచ్చి, మాంసం ముద్దలా మారినప్పుడు క్షార సూత్ర విధానంలో తొలగిస్తాం. దీనికి మొలల్ని కత్తిరించడంతో పాటు హరించే గుణం కూడా ఉంటుంది. మామూలుగా అయితే అల్లోపతి విధానంలో అర్శమొలలకు శస్త్ర చికిత్స చేస్తే, చేసే సమయంలోనూ, ఆ తరువాత బాగా నొప్పి ఉంటుంది. కాగా, క్షారసూత్ర విధానంలో ఆ నొప్పి ఉండదు. ఏమైనా సమస్యను తీవ్రతను అనుసరించి చికిత్సా విధానాలు, అందులో వాడే ఔషధాలు మారుతూ ఉంటాయి. మొత్తంగా చూస్తే అర్శమొలల నుంచి తాత్కాలిక ఉపశమనం ఇవ్వడం ఆయుర్వేదం అభిమతం కాదు. ఈ సమస్యలు జీవితంలో మరోసారి రాకుండా శాశ్వతంగా నిర్మూలించే లక్ష్యంగా ఆయుర్వేదం పనిచేస్తుంది.

# రాజమౌళికి హీరోయిన్ షాక్.. సరిదిద్దే ప్రయత్నం.. అప్పటికే నష్టం జరిగిపాయె..!



ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎదురు చూస్తున్న సినిమాల్లో ముందు వరసలో ఉంటుంది. జక్కన్న స్టాంప్ వాల్యూ అలాంటిది మరి! రామ్ చరణ్ – ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న ఈ చారిత్రక సినిమాపై ఆడియన్స్ లో ఎన్నో అంచనాలున్నాయి. ఇటీవల రిలీజైన టీజర్లకు వచ్చిన విశేష స్పందనే ఆ విషయం తెలియజేసింది. దీంతో.. సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని వరల్డ్ వైడ్ గా ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇలాంటి టైంలో జక్కన్నకు షాకిచ్చింది హీరోయిన్. మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు కొమరం భీం జీవితాలను స్పృశిస్తూ.. కాస్త కల్పితాన్ని యాడ్ చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఈ సినిమాలో చరణ్ అల్లూరి గా.. తారక్ భీమ్ పాత్రలో నటిస్తున్నారు. ఐదు భాషల్లో రాబోతున్న ఈ భారీ సినిమాను.. డీవీవీ దానయ్య నిర్మిస్తుండగా.. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమై దాదాపు రెండేళ్లు గడిచింది. అయితే.. కొవిడ్ ఇతరత్రా సమస్యల కారణంగా షూటింగ్ జాప్యమవుతూ వస్తోంది. ఇంకా.. ఈ సినిమాలో ప్రధాన ఘట్టాలను షూట్ చేయనేలేదు. లాక్ డౌన్ కారణంగా చిత్రీకరణ నిలిచిపోవడం.. ఆ తర్వాత రాజమౌళి ఫ్యామిలీతోపాటు లేటెస్ట్ గా రామ్ చరణ్ వరకు కరోనా బారిన పడడం వంటి కారణాలు చాలా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల కారణంగా.. ఈ సినిమా విడుదల రెండు సార్లు వాయిదా పడింది. ఈ చిత్రాన్ని 2020 జూలై 30న విడుదల చేస్తామని షూటింగ్ ఆరంభంలోనే ప్రకటించింది యూనిట్. కానీ.. చిత్రీకరణ పూర్తి కాకపోవడంతో మరోతేదీని ప్రకటించింది. 2021 జనవరి 8న రిలీజ్ అవుతుందని జక్కన్న వెల్లడించాడు. కానీ.. అది కూడా సాధ్యం కాలేదు. దీంతో.. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఫ్యాన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో దర్శకుడికి భారీ షాకిచ్చింది లేడీ స్కాట్. ఈ సినిమాలో లేడీ స్కాట్గా చేస్తున్నారు హాలీవుడ్ నటి అలీసన్ డూడీ. ఆమె లేటెస్ట్ గా తన ఇన్స్టాగ్రామ్ అకౌంట్లో గురించి ఓ పోస్ట్ చేసింది. అయితే.. అది మామూలు విషయం కాదు. ఆ సినిమా రిలీజ్ డేట్ గురించింది. యూనిట్ అధికారికంగా ప్రకటించక ముందే.. అక్టోబర్ 8న విడుదల కాబోతోందని రాసుకొచ్చింది అలీసన్. అయితే.. చేసిన పొరపాటు ఏంటో గుర్తించిన అలీసన్ డూడీ వెంటనే తన పోస్ట్ డెలీట్ చేసింది. కానీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మనోళ్లు కంప్యూటర్ కన్నా స్పీడు కదా.. ఆమె పోస్టు డెలీట్ చేసే లోపే .. స్క్రీన్ షాట్స్ కొట్టేశారు. సోషల్ మీడియాలో వేసేశారు. ఇప్పుడీ న్యూస్ వైరల్ అవుతోంది. మరి జక్కన్న ఏం చేస్తాడు? అదే రోజున సినిమా రిలీజ్ చేస్తాడా? మరో డేట్ ను ప్రకటిస్తాడా? అన్నది చూడాలి.

# సమంత వర్సెస్ దీపిక.. తీవ్రవాదులయ్యారు!!



తీవ్రవాదం.. దేశభక్తి.. గూఢచర్యం నేపథ్యంలో సినిమాలు ఎన్ని వచ్చినా మెజారిటీ భాగం బ్లాక్ బస్టర్ విజయం సాధించాయి. ఇప్పుడు అదే తీవ్రవాదం నేపథ్యంలో వచ్చిన వెబ్ సిరీస్‌లు అంతకుమించి సంచలనం సృష్టిస్తున్నారు. తెలుగు కుర్రాళ్లు రాజ్ అండ్ డీకే రూపొందించిన ఫ్యామిలీమ్యాన్ సీజన్ 1 చక్కని విజువలైజేషన్ స్టోరీతో అందరి దృష్టిని ఆకర్షించింది. తొలి సీజన్ బ్లాక్ బస్టర్ అవ్వడంతో సీజన్ 2పైనా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సీజన్ లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చేరడంతో తెలుగు నాటా చాలా ఆసక్తి నెలకొంది. సీజన్ 2లో తీవ్రవాదిగా నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రతో సమంత సర్ ప్రైజ్ చేయబోతున్నారని లీకులు అందాయి.
ఫ్యామిలీ మ్యాన్ 2 త్వరలోనే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. సరిగ్గా సమంత తరహాలోనే ఇప్పుడు దీపిక పదుకొనే కూడా మరో తీవ్రవాదం బ్యాక్ డ్రాప్ సిరీస్ లో జాయిన్ కావడం ఉత్కంఠ పెంచుతోంది. తీవ్రవాదం నేపథ్యంలోని స్పెషల్ ఓపీఎస్ కూడా ఫ్యామిలీ మ్యాన్ అంత పాపులర్ సిరీస్.. ఇది కూడా పెద్ద హిట్టయ్యింది.. స్క్రీన్ టైమ్ ఆద్యంతం ఇంట్రెస్టింగ్ గా యంగేజ్ చేస్తుంది. ఇప్పుడు స్పెషల్ ఓపీఎస్ సీజన్ 2లో దీపిక పదుకొనే చేరారు? అనగానే అభిమానుల్లో ఒకటే ఆసక్తి నెలకొంది. దీపిక ఇంతకు ముందే యుఎస్ టాలెంట్ ఏజెన్సీ ఐసిఎమ్ తో దీపికా పదుకొనే ఓ ఒప్పందంపై సంతకం చేశారు. రిటర్న్ ఆఫ్ క్జాండర్ కేజ్ లో విన్ డీజిల్– డోన్నీ యెన్ – రూబీ రోజ్ లతో పాటు దీపికా పదుకొనే హాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఐసిఎమ్ రూపొందిస్తున్న స్పెషల్ ఓపీఎస్ 1.5 హిమ్మత్ స్టోరీకి దీపిక సంతకం చేసింది. నీరజ్ పాండే ఈ సిరీస్ ని తెరకెక్కిస్తున్నారు. డిస్నీ హాట్ స్టార్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

# ప్రభాస్.. దీపికా పదుకొణె.. రెండు సీక్రెట్లు!

రెబల్ స్టార్ ప్రభాస్ గతంలో ఎన్నడూ లేనంత దూకుడును ప్రదర్శిస్తున్నాడు. మనోడి టైం టేబుల్ చూస్తుంటే.. రోజుకు 24 గంటలు సరిపోవట్లేదు అనేవారి జాబితాలో చేరిపోయేట్టున్నాడు! అంత హెక్టిక్ షెడ్యూల్ తో వరుస సినిమాలు ప్రకటించాడు. షూట్ కూడా అదేవిధంగా కొనసాగుతోంది. మన డార్లింగ్ అప్ కమింగ్ మూవీ 'రాధేశ్యామ్'. రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ ప్రస్తుతం ఫినిషింగ్ స్టేజ్ లో ఉంది. ఈ సినిమా పూర్తికాకుండానే.. సెన్సేషన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో 'సలార్' స్టార్ట్ చేసేశాడు. ఇటీవలే కొబ్బరికాయ కొట్టిన ఈ మూవీ రెగ్యులర్ షూట్.. అతి త్వరలో ప్రారంభం కాబోతోంది. ఈ చిత్రం కోసం 60 రోజులపాటు కంటిన్యూస్‌గా షూటింగ్‌లో పాల్గొంటాడు ప్రభాస్. ఇక ఈ రెండు సినిమాలు లైన్లో ఉండగానే.. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న పౌరాణిక చిత్రం 'ఆదిపురుష్'ను తెరపైకి తెచ్చాడు. ఈ సినిమా కోసం కూడా తన కాల్షీట్ నుంచి 60 రోజులు కేటాయించాడు రెబల్ స్టార్. ఈ రెండు సినిమాలను వచ్చే సెప్టెంబర్ నాటికి కంప్లీట్ చేయాలనే టార్గెట్ తో పక్కా ప్రణాళిక రూపొందించుకున్నాడు. ఈ మూడు సినిమాలతో పాటు సెట్స్ పైకి రాబోతున్న మరో మూవీ నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్. బాలీవుడ్ నటి దీపికా పదుకొణెతో ప్రభాస్ రొమాన్స్ చేయబోతున్న ఈ చిత్రంపై కూడా అభిమానుల్లో అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. భారీ బడ్జెట్ తో తెరకెక్కబోతున్న ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశాడు దర్శకుడు.

# చిరుతో ఫొటో.. నాగ్‌తో వీడియో.. సోహెల్ కథ మస్తుగుంది!



బిగ్ బాస్–4 సీజన్ విజేతతో సమానంగా క్రేజ్ దక్కించుకున్న కంటిస్టెంట్ సోహెల్. గ్రాండ్ ఫినాలెలో అమౌంట్ తీసుకొని టైటిల్ రేస్ నుంచి డ్రాప్ అయిన సోహెల్ సంచలనం సృష్టించాడు. సీజన్ ముగిసింది.. హడావిడి కూడా తగ్గింది. అయితే.. సరిగ్గా రెండు నెలల తర్వాత మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాడు సోహెల్. బిగ్ బాస్ టైటిల్ పోరులో ముగ్గురు కంటిస్టెంట్లు మిగిలారు. ఆ సమయంలో హోస్ట్ నాగార్జున 20 లక్షల ఆఫర్ ప్రకటించాడు. ఈ అమౌంట్ తీసుకొని టైటిల్ పోరు నుంచి వైదొలగొచ్చని చెప్పాడు. కానీ.. ఎవ్వరూ ముందుకు రాలేదు. అయితే.. కాసేపటి తర్వాత మరో ఐదు లక్షలు పెంచి మొత్తం రూ.25 లక్షలు చేశాడు నాగ్. దీంతో.. సోహెల్ ఆ ఛాన్స్ అందుకున్నాడు. చివరకు అభిజిత్ నాల్గో సీజన్ విజేతగా నిలవగా.. అఖిల్ రన్నర్గా మిగిలిపోయాడు. అయితే.. సోహెల్ డబ్బులు తీసుకొని టైటిల్ రేస్ నుంచి వైదొలగడంపై విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత.. సోహెల్ సినిమా తీస్తానని చెప్పడం.. చిరంజీవి క్యారెక్టర్ అడగడం వంటి విషయాలన్నీ వైరల్ అయ్యాయి. కాగా.. ఇటీవల నాగార్జున చిరంజీవిని కలిశాడు. నాగార్జునను కలిసిన సోహెల్.. ఆ సందర్భానికి సంబంధించిన వీడియోలను షేర్ చేశాడు. నాగార్జునతో ఉన్న సమయం చెప్పిన మాటలను తలుచుకుంటూ ఎమోషనల్ అయ్యాడు. 'మీ విలువైన సమయాన్ని ఇచ్చినందుకు థ్యాంక్స్.. మీ సూచనలు ఎప్పుడూ ఫాలో అవుతా'నంటూ చెప్పుకొచ్చాడు సోహెల్.

# కొరియన్ మూవీ రీమేక్‌లో విక్టరీ వెంకటేష్..?



కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన సినిమాలు విలక్షణమైన పాత్రలు ఎంచుకుంటూ వస్తున్న విక్టరీ వెంకటేష్ ఇప్పుడు ''నారప్ప'' సినిమాతో వస్తున్నాడు. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సురేష్ బాబు మరియు కలైపులి ఎస్.థాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇది సూపర్ హిట్ తమిళ మూవీ 'అసురన్' కి రీమేక్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. కంటెంట్ నచ్చితే రీమేక్ సినిమాలు చేయడానికి ఎప్పుడూ ముందుండే వెంకీ.. మరో రీమేక్ లో నటించనున్నాడని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుపాటి సురేష్ బాబు ఇటీవల కొరియన్ భాషకు చెందిన 'లక్కీ కీ' అనే సినిమాను రీమేక్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 2016లో దక్షిణ కొరియాలో కామెడీ అండ్ క్రైమ్ ఎంటర్?టైనర్ సినిమాగా వచ్చిన 'లక్కీ కీ' మంచి విజయం సాధించింది. ఈ మూవీకి సంబంధించిన అన్ని భారతీయ భాషల రీమేక్ హక్కులు సొంతం చేసుకున్నామని.. పాపులర్ హీరో అండ్ డైరెక్టర్‌తో ఈ సినిమా చేయనున్నట్లు సురేష్ ప్రొడక్షన్స్ ట్విట్టర్ ద్వారా పేర్కొంది. ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్ కలిసి నిర్మించనున్నారు. అయితే ఈ కొరియన్ రీమేక్ లో విక్టరీ వెంకటేష్ హీరోగా నటించనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజమెంతో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. కాగా సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిల్మ్ సంయుక్తంగా ఇంతకముందు 'ఓ బేబీ' సినిమాను నిర్మించారు. నందిని రెడ్డి దర్శకత్వంలో సమంత అక్కినేని ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం కొరియన్ 'మిస్ గ్రానీ' ఆధారంగా రూపొందించారు. ఇప్పుడు మరో కొరియన్ మూవీ 'లక్కీ కీ' కోసం సురేష్ ప్రొడక్షన్స్ మరియు గురు ఫిల్మ్స్ కలుస్తున్నాయి.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989